ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 7, 2026 | సంపుటి - 22 | సంచిక 106 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## అడ్డగోలు వ్యాపారం..
## కస్టమర్లకు శఠగోపం

- 9 ఏళ్లుగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకే సేల్‌టాక్స్ ఆఫీస్ పరిమితం
- ప్రభుత్వ ఖజానాకు భారీ గండి
- గత నెలలో సర్క్యులర్ జారీచేసిన ప్రభుత్వం

2

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 6(నినాదం):**

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలకు సత్వర సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 9 దశాబ్దాలు గడుస్తున్న సేల్ టాక్స్ ఆఫీస్ (వాణిజ్య పన్నుల కార్యాలయం) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకే పరిమితం అయింది. కొత్తగా ఏర్పాటు అయిన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సేల్ టాక్స్ కార్యాలయం ఏర్పాటు కాకపోవడంతో వ్యాపార నియంత్రణ పూర్తిగా క్షీణించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సేల్ టాక్స్ కార్యాలయం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్లలో ఉండడంతో వ్యాపారులు పన్నులు ఎగ వేతకు పాల్పడుతున్నారని తెలుస్తుంది. వినియోగదారునికి బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు జరపడం జీఎస్టీ నమోదు లేకుండా వ్యాపారాలు సాగించడం వంటి అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి దీనివల్ల వినియోగదారుడు నష్టపోవడం మరోవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం జరుగుతుందని అధికారులు కూడా అంతర్గతంగా అంగీకరిస్తున్న పరిస్థితి నెలకొని ఉంది.

వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద
## కాల్పులు
**తమకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా**

6



వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి.



10 నుంచి 16 వరకు
## సంక్రాంతి సెలవులు
**తెలంగాణ ప్రభుత్వం ప్రకటన**

2

## వరంగల్ కోట
## భూ ఆక్రమణలు తొలగించండి

- కోట తెలంగాణ వారసత్వ సంపద
- సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

**న్యూఢిల్లీ, నినాదం:**

2

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు.






తీవ్రం అవుతున్న
## పిచ్చికుక్కల బెడద
**భైంసాలో ఒక్కరోజే 50 మందిపై దాడి**

2



# మగువలది అధికారం..
# మగమహారాజుల పెత్తనం



## పంచాయతీల్లో అప్పుడే మొదలైన ఆధిపత్యం

- ఇలాగైతే డ్యూటీ చేయలేమంటున్న ఉద్యోగులు
- ఉప సర్పంచ్‌లను డమ్మీచేసే ఎత్తుగడలు

***గ్రామపంచాయతీల్లో కొత్త పాలక వర్గాలు కొలువుదీరి ఇంకా నెల రోజులు కూడా కాలేదు. కానీ కొన్ని గ్రామపంచాయతీల్లో భార్యలను డమ్మీ చేసి ఆ స్థానంలో అప్పుడే భర్తల పెత్తనం మొదలైనట్లుగా సమాచారం. ఇంకొన్ని చోట్ల సర్పంచ్ పదవులను అడ్డం పెట్టుకొని భార్యాభర్తలు ఇద్దరూ పెత్తనం చేయాలని చూస్తున్నట్లుగా తెలుస్తోంది.***

**ఏజెన్సీ ప్రతినిధి (భద్రాద్రి కొత్తగూడెం)**

కేవలం మహిళా సర్పంచ్‌ల భర్తలే కాదు, ఉప సర్పంచ్‌లు, చివరకు వార్డుమెంబర్ల భర్తలు కూడా గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బందిపై అప్పుడే పెత్తనం స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. భర్తలు చెప్పేదేమంటే.. వారు ఏ పదవుల్లో ఉన్నా తమ మాటే భార్యలకు శిలాశాసనమని, మేము ఎక్కడ సంతకాలు పెట్టమంటే వాళ్ళు అక్కడ పెడతారని, సభలు, సమావేశాలకు మాత్రమే వాళ్ళు హాజరై సంతకాలు చేస్తారని ఇక పరిపాలన అంతా మేమే నడిపిస్తామని, అవసరమైతే మేము కూడా మీటింగ్‌లకు వస్తామని ముక్కుసూటిగా చెబుతున్నట్లు సమాచారం. అలా రాకూడదని చెప్పలేక, రమ్మనమని చెప్పడం నిబంధనలకు విరుద్ధం కనుక జిల్లాలో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్న చోట్ల కార్యదర్శిలు ఈ విషయమై ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. పదవుల్లో ఉన్న భార్యలు కూడా తమకి గౌరవం, మర్యాదలు ఇచ్చినట్లే తమ భర్తలకు కూడా ఇవ్వాలని వాళ్ళ మాటలు విని పనులు చేయాలని ఉద్యోగులకు, సిబ్బందికి చెబుతున్నారు. ఇంకా కొందరైతే తమని ఆయా పదవులతో పిలిచినట్లుగానే తమ భర్తలను కూడా పిలవాలని చెప్పినట్లుగా సమాచారం. మహిళలకు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ ద్వారా ప్రజలు ఓట్లేసి ఆయా పదవుల్లో గెలిపించింది మహిళలను అయితే, వారి బంధువులు పంచాయతీల్లో పెత్తనం కోసం తహతహలాడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎక్కువగా మేజర్ గ్రామపంచాయతీలలోనే ఇలాంటి మగ పెత్తనం సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లుగా సమాచారం.

### అప్పుడే ఆధిపత్య పోరు

అధికారం, హోదా ఎలాంటి వారి మధ్య అయినా చిచ్చుపెడుతుంది. ఎన్నికల సమయంలో నాకు మీరు, మీకు నేను సపోర్టు. పంచాయతీ అభివృద్ధి కోసం మనం కలిసి పని చేద్దాం అనుకున్న సర్పంచి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులు గెలిచి పదవులు చేపట్టిన తర్వాత నా హోదా పెద్ద, నీ హోదా చిన్న అనే తారతమ్యాలు తలెత్తిమనసులు దూరమవుతున్నట్లు సమాచారం కొన్ని గ్రామపంచాయతీల్లో అప్పుడే ఇలాంటి తేడాలు తేటతెల్లమవుతున్నాయి.

### మహిళలకు స్వేచ్ఛ ఇవ్వాలి

మహిళలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇచ్చి పరిపాలనలో వారిని భాగస్వాములను చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సగం సీట్లు మహిళలకు రిజర్వ్ చేసింది. ఆ ప్రకారం రిజర్వ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా కొన్నిచోట్ల మహిళలు ఎన్నికైనారు. మహిళల భాగస్వామ్యం పెరిగిందనే ఆనందం సర్వత్రా వ్యక్తం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళా ప్రజాప్రతినిధుల కుటుంబీకులు వారికి సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటునందించాలి. అలా గాకుండా వారిని డమ్మీ చేసి వారికి బదులు కుటుంబాల్లోని పురుషులకు పదవీ పెత్తనం చెలాయించాలనుకుంటే ప్రభుత్వ లక్ష్యం నీరు కారడమే గాకుండా మహిళా చైతన్యానికి అడ్డుపడిన వారు అవుతారని పలువురు అభిప్రాయపడుతున్నారు..

**సర్పంచ్ ఉప సర్పంచ్‌లుగా ఇద్దరు పురుషులు లేదా స్త్రీలు ఉన్నచోట పెద్దగా ఇలాంటి సమస్యలు కనిపించడం లేదు. కానీ సర్పంచ్‌లుగా స్త్రీలు, ఉప సర్పంచ్‌లుగా పురుషులు ఉన్నచోట్ల, ముఖ్యంగా భార్యలకు బదులుగా భర్తలు పెత్తనం చేస్తున్నచోట ఇలాంటి సమస్యలు బహిర్గతం అవుతున్నాయి.**

మహిళా సర్పంచ్‌ల భర్తలు కొన్నిచోట్ల ఉప సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వొద్దని పంచాయతీ కార్యదర్శిలకు చెబుతున్నట్లు తెలిసింది. ఉపసర్పంచ్‌లను డమ్మీ చేసి భార్యలకు బదులుగా భర్తలే సర్పంచ్‌లుగా అవతారమెత్తి పంచాయతీ మొత్తాన్ని తమ గుప్పిటలో పెట్టుకుని పాలన సాగించాలని చూస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే సర్పంచ్‌లకు బదులు వారి భర్తలే ఉద్యోగులకు అనధికార ఆదేశాలు ఇస్తున్నట్లుగా సమాచారం. ఈ నేపథ్యంలో కొన్నిచోట్ల పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ ఉన్నందున ఆ ఇద్దరిని నడుమ ఐక్యత లోపిస్తే ఆ పంచాయతీ పాలన సజావుగా సాగడం కష్టమని అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతోంది.



# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

- అసెంబ్లీలో చర్చించి సరిచేస్తాం
- మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్
- ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్
- వారం రోజుల్లో మరో 3వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

**హైదరాబాద్,జనవరి6(నినాదం):**

తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు.



## టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

2

**హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు**

**భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.**



## కేసీఆర్ చెప్పు ధూళికీ సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కెసిఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



### కెసిఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

- అది గౌరవ సభ కాదు...కౌరవ సభ
- అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**జనగామ,జనవరి6(నినాదం):**

సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డి పైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. ▸▸తరువాయి 2లో..

## బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

- 95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి
- నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం
- అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు
- ఓఎన్‌జిసి అధికారుల వెల్లడి
- బ్లో ఔట్‌పై సిఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- పరిస్థితిని సిఎంకు వివరించిన అధికారులు
- పంట నష్టపోయిన కొబ్బరి రైతులకు తక్షణ సాయానికి ఆదేశం

5





## 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

**అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం**

### కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

- మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన
- నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,జనవరి6(నినాదం):**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి ▸▸తరువాయి 2లో..

## తీవ్రం అవుతున్న పిచ్చికుక్కల బెడద

**నిర్మల్, నినాదం:**

కుక్కల స్వైర విహారంతో జనం బెంబేలెత్తి పోతున్నారు. అవి దాడి చేసినప్పుడు హడావిడి చేస్తున్న అధికారులు తరవాత మరిచి పోతున్నారు. గ్రామం నుంచి పట్టణం వరకు కుక్కల బెడద తీవ్రం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తాజా నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఓ పిచ్చి కుక్క బీభత్సం సృష్టించింది. సోమవారం ఒక్కరోజే 50మందిపై దాడిచేసి గాయపరిచింది. ఈ పిచ్చికుక్క దాడిలో నలుగురు చిన్నారులు, 20 మంది మహిళలు, 26 మంది పురుషులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భైంసా ప్రభుత్వ ఆస్పత్రిలో కుక్క కాటు బాధితులు భారీగా చేరారు. ఆస్పత్రి వైద్యులు తక్షణం మెడికల్ సహాయం అందిస్తున్నారు. పిచ్చి కుక్కలను పట్టుకోవడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి సరైన పరిష్కారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. శునకాల దాడులతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని వాపోయారు. తమ ప్రాణాలను కాపాడటానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్కల దాడులపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. శునకాల దాడులు ప్రతిరోజూ పెరిగిపోతున్నాయని చెబుతున్నారు. అధికారులు సకాలంలో స్పందించకపోతే తీవ్ర ఆందోళనలు చేపడతామని ప్రజలు హెచ్చరించారు. అధికారులు త్వరగా పిచ్చి కుక్కలను పట్టుకోవాలని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడిరచింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.


## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

**న్యూఢిల్లీ, నినాదం:**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు.దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడిరచి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడిరచారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేంద్రప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడిరచారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

**హైదరాబాద్, నినాదం:**



సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

గత ప్రభుత్వ తప్పదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితిఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

### మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్

రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్, సర్వే- ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. మంగళవారం నాడు నాంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ (ట్రెస్సా) 2026 డైరీని మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ పదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థలో ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ ప్రజానీకం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదేళ్ల కాలంలో భ్రష్టు పట్టిన రెవెన్యూ వ్యవస్థను ఒక్కో మెట్టు పేర్చుకుంటూ గ్రామ స్థాయి వరకు బలోపేతం చేశామని ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని అయితే ఇవి సరిపోవని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా సాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా గడచిన రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 3500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం జరిగిందని వారం రోజుల్లో మరో మూడువేల మందిని తీసుకోబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తమ ప్రభుత్వం అర్థం చేసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల వల్లే కొంత ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్,



కోశాధికారి రమణారెడ్డి, కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, టిఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్, జగదీష్, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి జిహెచ్‌ఎంసీ జోనల్ కమీషనర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

### కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం



విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

**దానం, కడియం లాంటి వారే చేరారు**

**తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం**

**మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి**

హైదరాబాద్, నినాదం:

ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు.

# కేసీఆర్ చెప్పు ధూళికీ సరితూగని రేవంత్

అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితేనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్దాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్ ఫైరైయ్యారు. 'నువ్వెంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యక పోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు



లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### కెసిఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

తెలంగాణ అసెంబ్లీ నడుస్తున్న తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం నాడు జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది, సర్దుకు పోవాలన్నారు. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటినీ మర్చిపోయారనీ కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్‌ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్‌లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.

# అడ్డగోలు వ్యాపారం.. కష్టమర్లకు శఠగోపం



కొత్త జిల్లా కేంద్రంలో సేల్ టాక్స్ కార్యాలయం లేకపోవడం వల్ల తనిఖీలు పర్యవేక్షణ పూర్తిగా బలహీనపడిందని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పాత జిల్లాకు వెళ్లి ఫిర్యాదులు చేయాలంటే సమయము ఖర్చు వృథా అవుతుందని చాలామంది వినియోగదారులు మౌనంగా ఉండి పోతున్నారు. ఈ పరిస్థితులను కొందరు వ్యాపారస్తులు తమకు అనుకూలంగా మలుచుకుని అడ్డగోలు దందాలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 2025 డిసెంబర్ 22న ఆయా జిల్లాల కేంద్రాలలోనే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగాలని సర్క్యులర్ జారీ చేసినప్పటికీ సేల్ టాక్స్ కార్యాలయం నేటికి ఉమ్మడి జిల్లాలోనే ఉండడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే కలుగజేసుకొని నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి సేల్ టాక్స్ కార్యాలయం వచ్చే విధంగా చేయాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

వినియోగదారులు పెట్టిన డబ్బులకు సరిపడా నాణ్యమైన వస్తువులు లభించకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. ఏదైనా వస్తువు వినియోగదారుడు కొన్నట్లయితే ఆ వస్తువు తయారైన తేదీ మరియు కాల పరిమితి తేదీలను గమనించాలి. తీసుకున్న వస్తువుల కు రసీదు పొందాలి వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి. కొత్త జిల్లా ఏర్పాటై 9 సంవత్సరాలు పూర్తయిన నేటికీ సేల్ టాక్స్ కార్యాలయం కపోవడంతో నాసిరకమైన వస్తువులు కూడా అధిక ధరకు కొనడం వల్ల వినియోగదారులపై ఆర్థిక భారం పడడమే గాక ప్రభుత్వ ఖజానాకు గండిపడే అవకాశం ఉన్నందున నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో క్వాలిటీ కంట్రోల్ కార్యాలయం సేల్ టాక్స్ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలి.



**- వి. రఘునాథ్**

**కన్స్యూమర్ అవేర్నెస్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ(కార్డ్స్) జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, నాగర్ కర్నూల్**

కిరాణం సామాను తీసుకున్నాను 2 వేల రూపాయలు బిల్లు అయింది. తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారు. ఇదేమిటి బిల్లు ఇవ్వండి అని అడిగితే ఇదే బిల్లు అని చెబుతున్నారు నేను పెట్టిన డబ్బులకు వారు ఇచ్చిన వస్తువులు నాణ్యతగా ఉన్నాయా లేదా అని నాకు అనుమానం కలుగుతుంది. చెప్పుల షాపు వద్ద చెప్పులు కొనుక్కున్నాను బిల్లు ఇవ్వమని అడిగితే బిల్లు ఇవ్వము అని నిర్మోహమాటంగా చెబుతున్నారు. చెప్పుల క్వాలిటీ సరిగ్గా లేదు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బట్టలు, కిరాణం, చెప్పులు, ఇలా ఎక్కడ విక్రయాలు జరిపిన సరైన బిల్లు ఇవ్వడం లేదు. వస్తువులు కూడా నాసిరకంగానే ఉన్నాయి. ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదు. సంబంధిత అధికారులు స్పందించాలి.



**- J. జగదీష్ వినియోగదారుడు, నాగర్ కర్నూల్**

## రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్‌జిటి

**299 టిఎంసిలకు సంతకం చేసింది కెసిఆర్**

**జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం**

హైదరాబాద్ : 90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా`గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు`రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. కేసీఆర్ 299 టీఎంసీలకు సంతకం చేసి.. తెలంగాణకు వచ్చిన అవకాశాన్ని కోల్పోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధిలేదు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి కేసీఆర్ ఏం సమాధానం చెబుతారు. కేఆర్ఎంబీ కొత్తగా నీటి కేటాయింపులు చేయదు' అని పేర్కొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**KALIGIRI**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**08.04.2026** నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, Main Road,
Near RTC Bus Stand,
Kaligiri, S.P.S.R Nellore District,
Andhra Pradesh State, Pin – 524224.
Phone No - 08626248333,
09188903398, 09288013528.
Email id : mgkal5065@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# ప్రత్యేక స్వచ్ఛ సర్వేక్షన్ పారిశుద్ధ కార్యక్రమాలు



**అల్వాల్, జనవరి 6 (నినాదం) :** అబశ్రీశ్రీస్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్పెష ల్ శానిటేషన్ కార్యక్రమము నిర్వహించారు. కొత్తగా ఏర్పడిన 181 మిర్జాల గూడ గౌతమ్ నగర్ భవాని నగర్ గౌతమ్ నగర్ రైల్వే ట్రాక్ ప్రాంతంలో స్థానికులు చెత్తాచెదారం వేయడం వలన రైల్వే గేట్ పడినప్పుడు రోడ్డుపై నిలిచిన వాహనదారులకు అసౌకర్యంగా దుర్వాసన వచ్చుచున్నందున స్థానిక నాయకులు ప్రజావాణి కార్యక్రమం లో వినతి తెలిపినారు. అందుకు వెంటనే స్పందించిన అధికారులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రైల్వే గేటు పరివాహ ప్రాంతంలో చెత్తాచెదారాలు తొలగించి జరిగినది. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జకియా సుల్తానా,సర్కిల్ 5 మల్కాజిగిరి పాల్గొన్నారు. అంతరం మాట్లాడుతూ మల్కాజిగిరిలో అనేక ప్రాంతాలలో రైల్వే ట్రాక్లు తో ఉన్నదని రైల్వే పరివాహక ప్రాంతాలలో పాదాచార్యులు వాహనదారులు తమ ఇంటిలోని చెత్తను బహిరంగంగా ప్రదేశాలలో వేయటం వలన ప్రయాణించు వారికి అసౌకర్యంగా కనిపిస్తుంన్నదని అనారోగ్యం గురి అవుతున్నారని కమిషనర్ అన్నారు. ప్రతి వారు తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే అందించి ప్రతినెల 100 రూపాయలు రుసుము చెల్లించాలని తెలిపారు. ఇది ప్రజల సహకారం ద్వారానే అవుతుందని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తుగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైల్వే ప్రాంతాలలో పని చేయటం వలన ఇతర జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాలను సమయానికి శుభ్ర పరచలేకపోవుచున్నామని ప్రజలకు అసౌకర్యం కలుగుతున్నదని అందుకు ప్రజలు దయచేసి తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటోకు మాత్రమే అన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం వలన అంటువ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యా నికి గురి అవుతారన్నారు. దీనివల్ల మలేరియా డెంగు కలరా కరోనా లాంటి భయంకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున చెత్త నిర్వహణ పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్జకియా సులానా, డిఇఇ(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మహేశ్వర్, డి ఈ ఈ మహేష్, సానిటరీ సుప్రవైజర్ శ్రీనివాస్, జవాన్ నర్సింగ్, అలీ, నవాజ్, ప్రభాకర్, చిట్టిబాబు, ఎల్లయ్య, శేఖ ర్ ఎస్ ఎఫ్ ఎ లు స్థానికులు ఈ కరుణాకర్ వాసంశెట్టి శ్రీనివాస్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు గొప్ప వరం



**సిద్దిపేట (దుబ్బాక) (నినాదం):** దుబ్బాక మండల కేంద్రం లోని సిఎస్ఆర్ క్యాంపు కార్యాలయం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ విలువైన చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట డివిజన్ నిస్సి స్వాతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం

**పదవ తరగతి విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయులు**

**పాఠశాల పై విద్యార్థి తల్లిదండ్రుల దాడి ఫర్నిచర్ ధ్వంసం**

**ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ను చితకబాది పోలీసులకు అప్పగింత**





**కుత్బుల్లాపూర్ జనవరి 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ చంద్రగిరి నగర్ లోని నిస్సీ స్వాతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం ఉపాధ్యాయ లోకానికి తలవంపులు తెచ్చే విధంగా ఉన్నదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిస్సి స్వాతి పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థునీల పట్ల ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆ విషయాన్ని అమ్మాయి తన తల్లిదండ్రులకు తెలపడంతో విషయం బయటకు వచ్చింది. తమ కుమార్తె పట్ల అమానుషంగ ప్రవర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ప్రవర్తనను జీర్ణించుకోలేని అమ్మాయి తల్లిదండ్రులు, కోపంతో పాఠశాల పై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ ను చితకబాది,పోలీసులకు అప్పగించారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సంఘాల అభివృద్ధికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది

**ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులతో పుప్పాల భాస్కర్**



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియో జకవర్గం సూరారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ను ఓ మణికంఠ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియో జకవర్గ సంఘం అధ్యక్షులు గడేల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, అలాగే నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ అంశంపై విస్తృతంగా చర్చించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సంఘ సభ్యులకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు శాశ్వత వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, ప్రజా సంఘాల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అంశాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుళ్లి సాధ్యమైన అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియో జకవర్గ సంఘం చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకట్ నాయి, మాజీ అధ్యక్షులు ఏ. రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి కే. పరమేష్ నాయి, చైర్మన్ గడ్డం రవీందర్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయి,ఉపాధ్యక్షులు నరేష్ నాయి, సలహా దారులు బిక్షపతి నాయి, కోశాధికారి సతీష్ నాయి, యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయి, షాపూర్ నగర్ అధ్యక్షులు బండారి తిరుపతి దాసు నాయి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయి తో పాటు ఇతర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రెటినోపతి స్క్రీనింగ్ ఎక్కువమందికి నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, జనవరి6 (నినాదం) :** జిల్లాలో క్షయ(టీ బీ) వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ తో పాటు, రెటినోపతి స్క్రీనింగ్ వీలైనంత ఎక్కువమందికి నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వైద్యశాఖ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మధుమేహ ఃదృష్టిః కార్యక్రమంలో భాగంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు నిర్వహిస్తున్న రెటినోపతి స్క్రీనింగ్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉన్న19 వేల మంది డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఈ కార్యక్రమంలో స్క్రీనింగ్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రెటినోపతి స్క్రీనింగ్ ద్వారా దృష్టిలోపం కలిగి ఉన్న అనుమానితులకి ట్రీట్మెంట్ ఇవ్వాలని సూచించారు. ఏప్రిల్ చివరినాటికి ప్రతి ఒక్క డయాబెటిస్ ఉన్న వ్యక్తికి రెటినోపతి స్క్రీనింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో డోర్ టు డోర్ క్షయ వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత ఎక్కువమందికి టీబి స్క్రీనింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో ప్రతిరోజు 100 మందికి టీబీ ఎక్స్రే పరీక్షలు చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో ఇప్పటికే నిర్ధారణ అయిన 584 మంది క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు కూడా ఎక్స్రే నిర్వహించాలని తెలిపారు. ఇక జిల్లాలో గర్భిణీల రిజిస్ట్రేషన్ల (ఏ ఎన్ సీ ) సంఖ్య కొన్ని మండలాల్లో తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయని, అదేవిధంగా జిల్లాలో నవజాత శిశు మరణాల రేటును పూర్తిగా తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. దాంతోపాటుగా పీహెచ్సీలలో ప్రసవాల సంఖ్యను పెంచడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ దవాఖానాలపై నమ్మకం పెంచాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు రాబోయే నెలలో ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీల డేటాను తీసుకుని ముందుగానే వారితో సంప్రదింపులు చేయాలని, తద్వారా వారు పిహెచ్సి కి వచ్చి డెలివరీ చేయించుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో సి సెక్షన్ డెలివరీ రేట్ ఎక్కువగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రులపై అధికారులు నిఘా ఉంచాలని సూచించారు. ఆయా ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను కూడా సి సెక్షన్ చేస్తున్నట్లు తేలితే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో నవజాత శిశువులకు సకాలంలో అన్ని రకాల టీకాలను అందజేయాలని వైద్యాధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు

# మంత్రి చొరవతో కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు



**ధర్మపురి ప్రతినిధి.జనవరి6 ( నినాదం) :** ధర్మపురి పట్టణాభివృద్ధిలో భాగం గా పలు కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. స్వర్ణకార సంఘం, అంబెడ్కర్ సంఘం ( పాత హరిజనవాడ) పద్మశాలి సంఘం, మున్నూరు కాపు సంఘం, బ్రాహ్మణ కర్మకాండ గది నిర్మాణం కోసం ఒక్కో కుల భవనానికి 10 లక్షల చొప్పున 50 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంతకాలం క్రితం పట్టణానికి చెందిన కుల సంఘాల బాధ్యులు రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి అభివృద్ధి కి సహకరించాలని విన్నవించారు. స్పందించిన మంత్రి జూ= గ్రాంట్ ద్వారా 5 కుల సంఘాలకు 10 లక్షల రూపాయల చొప్పున కమ్యూనిటీ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కు లేఖలు పంపించారు. అభివృద్ధి పనులకోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి , స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర సంక్షమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆయా సంఘాల నేతలు బాధ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి : సీఐ సాయిరమణ




**ఖానాపురం జనవరి 6 (నినాదం) :** రోడ్డు నిబందనలు పాటించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని దుగ్గొండి సీఐ సాయిరమణ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఖానాపురం ఎస్ ఐ రఘుపతి అద్వర్యంలో ఖానాపురం మండలం బుధరావు పేటలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ సాయిరమణ మాట్లాడుతూ జనవరి31 వరకు జరిగే రహదారి భద్రత మాసోత్సవాలలో విద్యార్థులను, అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రతి విద్యార్థి వాళ్ళ తల్లిదండ్రుల నుండి తాము రోడ్డు నిబంధనలు పాటిస్తాం అని హామీ పత్రం తీసుకోవాలి అన్నారు. అతి వేగం, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు, సీటు బెల్ట్ పెట్టుకోక పోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అందరూ రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు. అందరూ వారికి వారుగా నిబంధనలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వహరిస్తున్నామని, లైసెన్స్ లు రద్దు చేస్తున్నామని తెలిపారు. రహదారి భద్రతా జాగ్రత్తలు పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, వాహన పత్రాలన్నీ సక్రమంగా ఉంచుకోవాలని సూచిం చారు. ఈకార్యక్రమంలో ఎస్ ఐ రఘుపతి ,పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola
Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ది సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీతలను కోరారు. డిమాండ్ నోటీసులను స్వీకరించకుండా రుణగ్రహీతలు తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): HL05KRM000053270 & HL31KRM000140563<br>1. శ్రీ/శ్రీమతి పద్మ గజ్జెల (అలియాస్) గజ్జెలపద్మ, సహ రుణగ్రహీత, దివంగత శ్రీ/శ్రీమతి గజ్జెల యెల్లయ్య గారి భార్య మరియు రుణగ్రహీత యొక్క తెలిసిన చట్టపరమైన వారసురాలు.<br>క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇంటి నెం. 8-19/2, కోహెడ గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, మల్లన్న దేవాలయం దగ్గర, బెజ్జంకి, తెలంగాణ – 505473 క్ర.సం. 1 కొరకు చిరునామా: సర్వే నెం. 556, కరీంనగర్ ఇంటి నెం. 8,9-19/2, కోహెడ గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా, కోహెడ గ్రామం, కోహెడ మండలం, మల్లన్న దేవాలయం దగ్గర, సిద్దిపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం, 505473 | HL05KRM000053270 కి సంబంధించి మొత్తం రూ.1500000/- & HL31KRM000140563 కి సంబంధించి మొత్తం రూ.700000/- | 02.01.2026<br>31.12.2025 నాటికి రూ.22,59,496/- (రూపాయలు ఇరవై రెండు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై ఆరు మాత్రమే) | తెలంగాణ సిద్దిపేట్ జిల్లా, కోహెడ మండలం, కోహెడ గ్రామపంచాయతీ మరియు రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 556లోని 298 చ.గ.ల విస్తీర్ణము గల భూమి, 966 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో నెం. 8-19/2. గల నివాస ఆర్‌సిసి ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జి. చంద్రయ్య ఇల్లు, పడమర: 12 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: కట్ట రాజయ్య ఇల్లు, దక్షిణం: హనుమంతు ఇల్లు<br>డిపాజిట్ చేసినవారు పైన తెలిపిన రోజు, నెల మరియు సంవత్సరంలో అతని/ఆమె చేతి గుర్తును పెట్టారు. |
| | ఈ నోటీసు గతంలో 24-10-2025 తేదీన జారీ చేసిన మా నోటీసుకు బదులుగా పంపబడింది. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద జారీ చేయబడిన 24-10-2025 నాటి మునుపటి నోటీసు వెంటనే ఉపసంహరించబడినట్లు గమనించగలరు. | | | |

డిమాండ్ నోటీసులను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీత(లు) గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దిష్ట కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు** కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేన్నట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: సిద్దిపేట్, తెలంగాణ
తేది: 02.01.2026

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

## ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF Home Finance

ఈక్వినాక్స్ బై ఫీనిక్స్-టవర్ 3,10వ అంతస్తు, డైమండ్ హిల్స్, లుంబినీ అవెన్యూ, రాయ్ దుర్గ్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ - 500081.

**స్వాధీనతా ప్రకటన** స్థిరాస్తి కోసం, (అనుబంధం-4) రూల్ 8(1)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి (ఇకమీదట ఐకెఎఫ్ గా రెఫర్‌చేయబడును)** అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సదరు చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన జారీ చేసిన **డిమాండ్ నోటీసు** ప్రకారం సంబంధిత రుణగ్రహీతలను (దిగువ తెలిపిన పేర్లు) నోటీసులో తెలిపిన రావలసిన బకాయి మొత్తం మరియు దానిపైన వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడ మైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు ఒకవేళ జరిపినట్లైతే **ఐకెఎఫ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారులు రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | **Lan :- LNKRM03722-230006262**<br>1. శ్రీ/శ్రీమతి భాగం గోపాల్<br>2. శ్రీ/శ్రీమతి బాగం రమా<br>అందరి నివాసం నం. 10-4-50, ఇందిరా నగర్, సిరిసిల్లా, టి.ఎస్.-505301, కరీంనగర్, తెలంగాణ, ఇండియా | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్లా జిల్లా, సిరిసిల్లా మండలం, సిరిసిల్లా మున్సిపాలిటి లోని ఇందిరానగర్ లోకాలిటీ లోగల 99 చ.గ.లు లేదా 82.77 చ.మీ.ల మొత్తం విస్తీర్ణం తో 290.61 చ.అ.ల. ప్లింత్ ఏరియా కలిగి ఆర్‌సిసి ఇం.నం. 10-4-50, (అస్సెస్‌మెంట్ నం. 1105003511) గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు : తూర్పు : 20' వెడల్పు రోడ్డు, పడమర: ఎం.డి. ఉస్మాన్ సఫియా ఇం.నం. 10-4-56, ఉత్తరం: ఎం.డి. దార్వేష్ జమీల ఇం.నం. 10-4-51, దక్షిణం: నంది శంకర్ ఇం.నం. 10-4-49.** | 13.10.2025<br>రూ.9,78,882.92/-<br>(రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 02.01.2026 |
| 2 | **Lan :- LNKOD04022-230006526**<br>1. శ్రీ/శ్రీమతి భూక్య ఉమ్లా.<br>2. శ్రీ/శ్రీమతి భూక్యా హుస్సేనా.<br>అందరి నివాసం, సూర్యాపేట (జిల్లా)-508204 మట్టంపల్లి (గ్రామం & మండలం), నల్గొండ, తెలంగాణ, ఇండియా మరియు **మరియు నివాసం** టి జమ్లాతండా (జి.పి.), ఉమ్లా తండా (వి) యథవాకిల్లా (ఆర్), మట్టంపల్లి (మం), సూర్యాపేట (జిల్లా), 508204, ప్రభుత్వ పాఠశాల. | సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, యాతవాకిల్లా రెవెన్యూ పరిధి జమ్లాతండా జిపి పరిధిలో గల 253 చ.గ.ల విస్తీర్ణం స్థలంలో నిర్మించిన నివాస ఇం.నం. 3-33 ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: భుక్య సేవియ ఇల్లు, దక్షణం: బానోతు శౌరి ఇల్లు, తూర్పు: ఆర్ & బి రోడ్డు, పశ్చిమం: జి.పి. రోడ్డు.** | 13.10.2025<br>రూ.6,70,957/-<br>(రూపాయలు ఆరు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే) | 02.01.2026 |
| 3 | **Lan :- LNJGT04323-240010091**<br>1. శ్రీ/శ్రీమతి కరం తిరుపతి,<br>2. శ్రీ/శ్రీమతి కరమ్ లత,<br>**అందరి నివాసం:** ఇం.నం. 1-64 బోర్నాపాల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా **మరియు అందరి నివాసం:** నెం:1-64 బూర్నపల్లి గ్రామం, బస్టాండ్ దగ్గర-505460. | తెలంగాణ రాష్ట్రం, జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం, బోర్నాపల్లి గ్రామంలోగల 181.95 చ.గ.లు లేదా 152.18 చ.మీ.ల. మొత్తం విస్తీర్ణంతో 538.33 చ.అ.ల. ప్లింత్ ఏరియా కలిగి నం. 1-64 (అస్సెస్‌మెంట్ నం. 96) గల టైల్డ్ రూఫ్ ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పశ్చిమం: కరం రాజలింగం ఇల్లు, ఉత్తరం: కరం నడిపి రాజం స్థలం, దక్షణం: మార్గం** | 13.10.2025<br>రూ.8,67,071.42/-<br>(రూపాయలు ఎనిమిది లక్షల అరవై ఏడు వేల డెబ్బై ఒక్కటి మరియు పైసలు నలభై రెండు మాత్రమే) | 02.01.2026 |
| 4 | **Lan :- LNKMM04323-240007447**<br>1. పొనుగోటి సరస్వతి.<br>2. రవి పొనుగోటి.<br>3. పొనుగోటి రోహిణి.<br>**అందరి నివాసం:** ఇం.నం. 1-1-142, మస్జిద్ సెంటర్ దగ్గర, దరీదు, ఖమ్మం (అర్బన్), ధరేదు బి.ఓ. ఖమ్మం, తెలంగాణ, (ఇండియా)-507003. | ఖమ్మం జిల్లా 507003, రఘునాథపాలెం మండలం ధరేదు గ్రామం లోగల 304.65 చ.గ.ల. విస్తీర్ణం ఇం.నం. 1-1-142 గల నివాస ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు: షేక్ జాన్సుబ్ ఇల్లు, పశ్చిమం: జి.పి. రోడ్డు ఉత్తరం: పి. పుష్పమ్మ ఇల్లు, దక్షణం: ఆలయం.** | 22.09.2025<br>రూ.15,70,891/-<br>(రూపాయలు పదిహేను లక్షల డెభై వేల ఎనిమిది వందల తొంభై ఒక్కటి మాత్రమే) | 02.01.2026 |
| 5 | **Lan :- LNSDD01823-240009159**<br>1. శ్రీ/శ్రీమతి పూర్ణా చారి రాళ్లబండి.<br>2. శ్రీ/శ్రీమతి ముత్తి లింగం రాళ్లబండి.<br>3. శ్రీ/శ్రీమతి రాళ్లబండి శ్వేత.<br>**అందరి నివాసం:** ఇం.నం.25-75, చీరియాల, సిద్దిపేట, వరంగల్, తెలంగాణ, ఇండియా **మరియు నివాసం:** ఇం.నం.21-31, గాంధీ రోడ్, చీరియాల్, సిద్దిపేట, తెలంగాణ-506223, గాంధీ చౌరస్తా దగ్గర-506223. | సిద్దిపేట జిల్లా, చెరియ్యాల గ్రామం & మండలం లోగల 137.40 చ.గ.ల విస్తీర్ణం డి.నం. 21-31 గల ఇంటి ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు: శ్రీ కొరెడ్ల మాధవ రెడ్డి భవనం, పశ్చిమం: శ్రీ తూము నర్సిములు భవనం, ఉత్తరం: శ్రీ భవనం. ఉప్పల చంద్రమౌళి, దక్షణం : సిద్దిపేట - చెరివాల్ - జనగాం పి.డ.బ్ల్యు.డి రోడ్.** | 13.10.2025<br>రూ.41,37,299.92/-<br>(రూపాయలు నలభై ఒక్క లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల తొంభై తొమ్మిది మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 02.01.2026 |
| 6 | **Lan :- LNWRG02824-250011331**<br>1. శ్రీ/శ్రీమతి రాజు నకరకంటి.<br>2. శ్రీ/శ్రీమతి సుకన్య నకరకంటి.<br>నివాసం:ఇం.నం. మెడికల్ మల్కాజిగిరి మౌలాలి ఆర్‌టిసి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా **మరియు నివాసం** ఇం.నం. హనుమకొండ జిల్లా, ఇనవోలు జిపి పరిధిలో-506143. | ఎస్ఆర్ఓ వరంగల్ ఫోర్ట్ హన్మకొండ జిల్లా, ఐనవోలు గ్రామం మరియు మండలం లోగల సర్వే నం. 945/3/3 లలో 224 చ.గ.లు లేదా 187.28 చ.మీ.ల. విస్తీర్ణం నం. 6-91/10/టి, గల ఖాళీ స్థలం తో ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు: మాదురి సారయ్య ప్లాట్, పశ్చిమం: నకరకంటి సరోజన ప్లాట్, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: అకారను సారంగనని ఇల్లు.** | 13.10.2025<br>రూ.11,05,266.62/-<br>(రూపాయలు పదకొండు లక్షల ఐదు వేల రెండు వందల అరవై ఆరు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 30.12.2025 |
| 7 | **Lan :- LNKRM02723-240007866**<br>1. శివ ప్రసాద్ బుడిమె.<br>2. బుడిమె పద్మలత.<br>3. రామనాథం బుస్సా.<br>**నివాసం:** ఇం.నం.: 5-1-111, మెయిన్ రోడ్ సిరిసిల్ల, వెంకటేశ్వర దేవాలయం దగ్గర, సిరిసిల్ల, ఎస్.ఓ. కరీంనగర్, తెలంగాణ, (ఇండియా)-50530,<br>**5. రామనాథం బుస్సా, నివాసం:** ఇం.నం.: 5-2-72, పెద్ద బజార్, సిరిసిల్ల, సిరిసిల్ల, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్లా జిల్లా, సిరిసిల్లా మండలం, సిరిసిల్లా మున్సిపాలిటి లోని విమల్ టాకీస్ ఏరియా వద్దగల గ్రామ కంఠంలో ప్లాట్ నం. 3 లోని 55.41 చ.గ.లు లేదా 46.32 చ.మీ.ల. మొత్తం విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 284.7 చ.అ.లు. మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 397.5 చ.అ.లు. రెండవ అంతస్తు ప్లింత్ ఏరియా 239.6 చ.అ.లు. కలిగిన మున్సిపల్ డోర్ నం. 5-2-72 (అస్సెస్ మెంట్ నం. 1105001254) గల ఆర్‌సిసి ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు : జొన్నల రమేష్ స్థలం, పడమర : 27 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు గుండ చిన్న మల్లేశం హెచ్.నెం.5-2-73, ఉత్తరం: పోకల ఆంజనేయులు హెచ్.నెం.5-2-68, దక్షిణం: గుండ చిన్న మల్లేశం హెచ్.నెం.5-2-73, బిట్ల రాములు హెచ్.నెం.5-2-75.** | 23.09.2025<br>రూ.32,17,869/-<br>(రూపాయలు ముప్పై రెండు లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది మాత్రమే) | 02.01.2026 |
| 8 | **Lan :- LNKRM00324-250011391**<br>1. శ్రీ/శ్రీమతి సిరివెళ్ల రాకేష్.<br>2. శ్రీ/శ్రీమతి సిరివెళ్ల శ్రీనివాస్.<br>3. శ్రీ/శ్రీమతి సిరివెళ్ల శైలజ.<br>4. శ్రీ/శ్రీమతి వాసలా శ్వేత.<br>**నివాసం:** ఇం.నం.: 9-2-29/1 భగవంత రావు నగర్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. **నివాసం:** ఇం.నం.: 9-2-29/1 భగవంత రావు నగర్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. | తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్లా జిల్లా, వేములవాడ మండలం, వేములవాడ మున్సిపాలిటీ లోని చెక్కపల్లి రోడ్ లోకాలిటీలో గల సర్వే నం 1809లో 121 చ.గ.లు లేదా 101.64 చ.మీ.ల. మొత్తం విస్తీర్ణంతో 486 చ.అ.ల. ప్లింత్ ఏరియా కలిగి టిన్ షెడ్ ఇం.నం. 9-2-29/1 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు: ఎస్.రుక్కమ్మ ఇంటి నం.9-2-29, పశ్చిమం: నేరెల్ల దేవదాస్ ఇంటి నం.9-2-30, ఉత్తరం: 18 అడుగుల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ఆర్. మల్లేశం ఇంటి కాంపౌండ్ వాల్** | 13.10.2025<br>రూ.25,20,770.62/-<br>(రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై వేల ఏడు వందల డెబ్బై మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 02.01.2026 |
| 9 | **Lan :- LNKRM02123-240010106**<br>1. శ్రీ/శ్రీమతి సుందరగిరి శ్రీనివాస్.<br>2. శ్రీ/శ్రీమతి సుందరగిరి భాగ్య.<br>**నివాసం:** ఇం.నం.: 2-28/3, వల్లంపహాడ్, కరీంనగర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా. **నివాసం:** ఇం.నం.: 2- 28/ 3, వల్లంపహాడ్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ– 505001, ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర -505001. | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, వల్లంపహాడ్ రెవెన్యూ గ్రామం (ప్రస్తుతం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కలసినది) లోగల సర్వే నం. 111/ఇ 151.25 చ.గ.లు లేదా 188.61 చ.మీ.ల మొత్తం విస్తీర్ణంతో 375 చ.అ.ల. ప్లింత్ ఏరియా కలిగి ఆర్‌సిసి ఇం.నం 2-28/3 (అస్సెస్‌మెంట్ నం. 1102800148) గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు: 33' వెడల్పు గల దారి, పశ్చిమం: సుందరగిరి అంజయ్య మరియు అతని సోదరుడి ఇంటి స్థలము, ఉత్తరం: సుందరగిరి సురేష్ (విక్రేత) భూమి, దక్షిణం: సుందరగిరి శంకరయ్య ఇల్లు.** | 13.10.2025<br>రూ.12,21,037.92/-<br>(రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఒక్క వేల ముప్పై ఏడు మరియు పైసలు తొంభై రెండు మాత్రమే) | 03.01.2026 |
| 10 | **Lan :- LNMNC03723-240008549**<br>1. శ్రీ/శ్రీమతి అనిల్‌కుమార్ యారా.<br>2. శ్రీ/శ్రీమతి సుష్మా పూర్మా.<br>**నివాసం:** సిఎస్‌పి కాలనీ, మారేడుపాక, రామగుండం, పెద్దపల్లి, కరీంనగర్, తెలంగాణ, ఇండియా మరియు **నివాసం:** ఇం.నం. 7-4-296/8, సిఎస్‌పి కాలనీ, జనగాం శివారు, ఎంసి లిమిట్ లో రామగుండం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505211. | పెద్దపల్లి మండలం మరియు జిల్లా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జనగామ గ్రామంలోగల 90.62 చ.గ.ల విస్తీర్ణం భూమి లో ఏసిసి షీట్ ప్లింత్ ఏరియా 520.24 చ.అ.లు. మరియు ఏసిసి షీట్ వరండా ప్లింత్ ఏరియా 92.62 చ.అ.లు. ఏసిసి షీట్ టాయిలెట్ ప్లింత్ ఏరియా 45 చ.అ.లు. తో ఇం.నం 7-4-296/8 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మల్లేష్ ఇల్లు, తూర్పు: గణేష్ ఇంటి నం. 7-4-296/7/1, పశ్చిమం: జి. మల్లయ్య ఇంటి నం. 7-4-296/9.** | 13.10.2025<br>రూ.8,48,051.62/-<br>(రూపాయలు ఎనిమిది లక్షల నలభై ఎనిమిది వేల యాభై ఒక్కటి మరియు పైసలు అరవై రెండు మాత్రమే) | 02.01.2026 |

తేది: 02.01.2026 / 03.01.2026 / 30.12.2025
ప్రదేశం: రాజన్న సిరిసిల్లా, సూర్యాపేట, జగిత్యాల, ఖమ్మం, సిద్దిపేట వరంగల్, కరీంనగర్, పెద్దపల్లి, తెలంగాణ.

సం/-
అధీకృత అధికారి,
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరుపున

# విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించండి

**సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ విజ్ఞప్తి**



వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (నినాదం) విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గోపాల్ పేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. భోజనాన్ని ఎలా వండుతున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వంట మనుషులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, కూరగాయలు ఎలా ఉన్నాయి? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వివరాలను ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యవంతంగా వండాలని, కూరగాయలు మంచిగా చేయాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని పాఠశాల యాజమాన్యాన్ని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు ఉన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా చావా ప్రణీత్



**పాలేరు, జనవరి 06(నినాదం):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కమిటి సభ్యులు గా నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన చావా ప్రణీత్ ను ఎన్నుకున్నారు. మూడు రోజుల పాటు శంషాబాద్ లో జరిగిన ఏబీవీపీ రాష్ట్ర 44 వ మహాసభలలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ప్రకటించారు. రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా చావా ప్రణీత్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడారు. రాష్ట్ర కార్య సమితి తీర్మానాలను అమలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. నాపై నమ్మకంతో రాష్ట్ర సమితిలో చోటు కల్పించినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్య సమితి ని బలోపేతం చేసేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రణీత్ ఎన్నిక పట్ల బీజేపీ నాయకులు కొండపల్లి శ్రీదర్రెడ్డి, గల్లా సత్యనారాయణ, చావా కిరణ్, పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడి



**గుండాల, జనవరి 6 (నినాదం):** ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడిని నిర్వహించిన నేపథ్యంలో మంగళవారం గుండాల ఎంఈఓ ఆఫీస్ నందు మధ్యాహ్న భోజన కార్మికులు మెమోరండం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను ప్రభుత్వం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఈ సమస్యలపై ఈనెల 8న కలెక్టరేట్ ని ముట్టడిస్తున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ వజ్జ.సుశీల, మండల కో కన్వీనర్ పాయం సారమ్మ, సిఐటియూ మండల అధ్యక్షురాలు ఎండి.నాజ్మ మధ్యాహ్న భోజన కార్మికురాలు మంగమ్మ, దుగ్గి ముత్తమ్మ పాల్గొన్నారు.

## యాదగిరి చిత్రపటానికి ప్రముఖుల నివాళులు



**ఖమ్మం, జనవరి 06(నినాదం):** రిటైర్డ్ విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించిన కట్టెకోల యాదగిరి (88) చిత్రపటానికి ప్రముఖులు నివాళులు అర్పించారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన దిశ దినకర్మానికి పలువురు హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత కార్యదర్శి రవి కిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ కేఎంసీ వైస్ చైర్మన్ మురళి, ఇతర ప్రజాప్రతితులు తో పాటు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొని వారి కుమారులైన కట్టెకుల నాగార్జున, మల్లికార్జున కుటుంబ సభ్యులను ఓదార్చారు.


## మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం



**నూతనకల్, జనవరి 6 (నినాదం):** మహిళ స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందించనుందని మండల కేంద్రంలో మంగళవారం సర్ఫ్ కార్యాలయంలో నిర్వహించిన వివోఏ లకు ఏపీఎం వెంకట్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్థిక సాయం మహిళలకు తోడ్పాటు అందించేందుకు కిరాణం, టైలరింగ్, దుస్తుల విక్రయ కేంద్రం, వ్యవసాయం, పాడి పశువుల పెంపకం తదితర జీవనోపాధికి అవసరమైన యూనిట్లను నెలకొల్పేందుకు అందించడంతోపాటు బ్యాంకులతో రుణాలు అందించి స్వయంగా వ్యాపారాలు చేసేలా ప్రోత్సహిస్తుందన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాట్లు, ఆర్టీసీకి అద్దె విద్యుత్తు బస్సులు, పెట్రోల్ బంకులు నిర్వహణ వంటి పథకాలలో అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ సరస్వతి, సునీత, కంప్యూటర్ ఆపరేటర్ ఉదయ్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

### నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 6 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటరు ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటర్ జాబితా సవరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా 3 మున్సిపాలిటీల్లోని వార్డుల వారీగా ఓటర్ల జాబితా అభ్యంతరాల పై మున్సిపాలిటీల వార్డుల వారీగా ఇదివరకే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాను జనవరి 1న నోటీసు బోర్డులపై వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, ఏవైనా తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సకాలంలో సమర్పించాలని సూచించారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10న ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం కోరారు. నాగర్ కర్నూలు జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీలు, నాగర్ కర్నూల్, మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, 48 పోలింగ్ కేంద్రాలు, కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు, 44 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులు, 38 పోలింగ్ కేంద్రాలు తెలిపారు. ఇప్పటివరకు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 28, అభ్యంతరాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 2, అభ్యంతరాలు కొల్లాపూర్ మున్సిపాలిటీలో 50, అభ్యంతరాలు వచ్చాయని వాటిని అన్నిటిని వెంటనే పరిష్కరిస్తామని, ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఒక వార్డుకు సంబంధించిన ఓటర్ మరో వార్డులో ఓటర్ గా ఉన్నట్లయితే ఈనెల తొమ్మిదో తేదీ నాటికి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలపాలని జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు కోరారు. ఫామ్ 7 లేకుంటే ఏ ఒక్క ఓటరు తొలగించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు గుర్తించిన, డూప్లికేట్, డబల్ ఓట్లు, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు, తరలి వెళ్లిన ఓటర్ల వివరాలను తమకు అందిస్తే పరిశీలించి ఫామ్ 7 ద్వారా తొలగిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మూడు మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల వారీగా జాబితా ప్రచురించడం జరిగిందని, ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ నెల 9వ తేదీ నాటికి అధికారులకు తెలియపరచాలని, ఈనెల 10వ తేదీన తుజాజాబితా విడుదల కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల కు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సన్నాహక ప్రక్రియను..
# పక్కాగా నిర్వహించాలి


### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
### వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**మహబూబాబాద్, జనవరి 06(నినాదం):** ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలన్నారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో ఓటరు జాబితాపై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో మంగళ వారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పూర్తి వివరాల పరిశీలన జరపాలని ఆదేశించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవిన్యూ. అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సిపిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి మారినేని వెంకన్న, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, అజయ్, శ్యామ్, రాజమౌళి, బొమ్మ వెంకటేశ్వర్లు, ఫరీద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా..

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి06(నినాదం):** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణ లోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలె క్టర్ నెలవారీ తనిఖీ చేశారు. ఇవి ఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీ లించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పని చేస్తున్నవి, లేనిది అడిగి తెలుసు కున్నారు. అత్యవసర సైరన్ మోగు తున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గు రించి అడిగి తెలుసుకున్నారు. భద్ర తా లోపాలు లేకుండా చూడాల న్నారు. చుట్టూ ప్రహారీ గోడ నిర్మా ణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావా ల్సిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరే ట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో పుష్కలంగా యూరియా

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 06: (నినాదం):** జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. రైతులకు సకా లంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో సొసై టీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరి యా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్య వసాయశాఖ యూరియా సరఫ రాను నిరంతరం పర్యవే క్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జేఈఈలో మెరిసిన గిరిజన కళాశాల విద్యార్థులు





**గుండాల, జనవరి 6 (నినాదం):** గుండాల గిరిజన గురుకులం కళాశాలలో చదివి జేఈఈలో ఉత్తీర్ణత సాధించి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు. డీ.నరసింహరావు(ఐఐఐటి కళ్యాణి పశ్చిమ బెంగాల్), బాణోత్ హేమంత్(ఎన్ఐటీ అగర్తల, త్రిపుర), జి.సతీష్ కుమార్(ఎన్ఐటీ రాంచీ, జార్ఖండ్), బీ.పాషా నాయక్(ఎన్ఐటీ రాంచీ, జార్ఖండ్)లను నేడు ఐటీడీఏ భద్రాచలంలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో విద్యార్థులకు ఐటీడీఏ పివో బీ.రాహుల్, గౌరవ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఏపీవో డేవిడ్ రాజ్, అర్సివో బీ.అరుణ కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లను అందించటం జరిగింది. ల్యాప్ ట్యాప్ లను అందిస్తూ మారుమూల గిరిజన గురుకుల కళాశాల గుండాలలో చదివిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించటానికి ప్రతిష్టాత్మక విద్యాలయాలలో సీట్లు సాధించటం గర్వించ దగిన విషయం అనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ బీ.ఏ.ఎల్ నారాయణ నాయక్, వైస్ ప్రిన్సిపల్ వి.సత్యనారాయణ, అధ్యాపకులు ఏ.రామచంద్రరావు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం అభినందించారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు సెర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన అత్యవసరం

### మెడికవర్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా. గ్రీష్మిక



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** సెర్వికల్ క్యాన్సర్ మహిళల్లో ఎక్కువగా కనిపించే ప్రధాన క్యాన్సర్లలో ఒకటని, దీనిపై సరైన అవగాహనతో పాటు ముందస్తు పరీక్షలు చేయించుకుంటే ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చని మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ గైనకాలజిస్ట్ డా. గ్రీష్మిక తెలిపారు. సెర్వికల్ క్యాన్సర్ మంత్ సందర్భంగా డా.గ్రీష్మిక మాట్లాడుతూ 30 సంవత్సరాల పై బడిన వయస్సు ఉన్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా పాప్ స్మియర్ టెస్ట్, హెచ్ పివి స్క్రీనింగ్ వంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రారంభ దశలో ఈ వ్యాధిని గుర్తిస్తే పూర్తిగా చికిత్స సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్ పివి వైరస్ సంక్రమణ, వ్యక్తిగత పరిశుభ్రత లోపం, పొగతాగడం వంటి కారణాల వల్ల సెర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డా. గ్రీష్మిక వివరించారు. అలాగే హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, ఎలాంటి లక్షణాలు లేకపోయినా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవాలని, అవగాహనే సెర్వికల్ క్యాన్సర్‌పై ప్రధాన ఆయుధమని డా. గ్రీష్మిక అన్నారు. మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ మహిళల ఆరోగ్య సంరక్షణకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు అందిస్తూ ఎప్పుడూ ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ సెంటర్ హెడ్. స్వామి, డీఎంఎస్ డా. యజ్ఞ, మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం







**పాలేరు జనవరి 06( నినాదం):** మంగళవారం స్థానిక నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సంపూర్ణ సురక్ష కేంద్రం వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో సుమారు 80 మందికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ ద్వారా హెచ్ఐవి, క్షయ, సిఫిలిస్, బిపి షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మ, ఉప సర్పంచ్ మహేశ్వరరావు, డా. బి. చందు నాయక్, జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి (ఎయిడ్స్ ఢ లెప్రసీ) రమేష్ లోకేశ్వర్, యస్.జి.డి.సి, డా.మంగళ మెడికల్ సూపర్‌డెంట్ గారు, డాక్టర్ కే రాజేష్ కే రాజేష్, డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ డా. సన మెడికల్ ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేలకొండపల్లి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి చందు నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ హెచ్ఐవి పట్ల పూర్తి అవగాహన కలిగి హెచ్ఐవి బారిన పడకుండా కాపాడుకోవాలని తెలియజేశారు అలాగే అందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తత కలిగి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ యూనిట్ డిపిఎం ఎన్ స్వప్న మాధురి, సిబ్బంది నాగయ్య, వీరయ్య, మహమూద్ అలీ, డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ కొండలరావు, బి.వీరన్న హెచ్ ఈ ఓ, సి ఎస్ చంద్రశేఖర రావు, హెచ్ ఈ ఓ, ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ గారు, దేవయ్య, ఎస్ టి ఎస్, ఎస్ ఎస్ మేనేజర్ రామక్రిష్ణ రెడ్డి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వై ర్.జి.కేర్. సి ఎల్ డబ్ల్యూ సరోజిని తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీ.ఎం.ఆర్ కేసులో దర్యాప్తు వేగవంతం చేయాలి

### వైట్ కాలర్ నేరాల పై ప్రజలలో అవగాహన పెంచాలి
### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** సీ.ఎం.ఆర్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని సాక్ష్యల సేకరణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని కోర్టుల్లో కేసుల ప్రాసిక్యూషన్ బలోపేతం చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై డివిజన్ల ఏసీపీలు , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ ప్రత్యేకంగా ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కేసుల పురోగతిని తరచూ సమీక్షిస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. నిజామాబాద్ లో పెరుగుతున్న వైట్ కాలర్ నేరాలపై ప్రధానంగా సైబర్ మోసాలు, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు, ఆర్థిక నేరాలు, నకిలీ పత్రాల తయారీ వంటి అంశాలపై చర్చించి, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని , ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. బాధితులకు త్వరిత న్యాయం అందేలా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్లను గురించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డు లను కలుపుతూ ఉండేటటువంటి లింక్ రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే ,స్టేట్ హైవే అథరిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్ ఏసిపి రాజ వెంకటరెడ్డి , బోధన్ ఏసిపి శ్రీనివాస్ , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, సైబర్ క్రైమ్ ఏసిపి వై.వెంకటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిసిఆర్బి సిఐ రమేష్ సిఐలు , ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ద్వారానే పార్టీ బలోపేతం

### మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి
### రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**నల్లగొండ ప్రతినిధి జనవరి 6( నినాదం):** ప్రజా పోరాటాతోనే పార్టీ బలోపేతం అవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, ఎవరు ఏమనుకున్నా పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ ఏకైక పార్టీ ఎర్రజెండా అన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమై కమ్యూనిస్టు నాయకులను ఓడించారని చూసిన ప్రజల అండతో అనేకచోట్ల గెలిచారని గుర్తు చేశారు. డబ్బు, మద్యంతో మభ్యపెట్టిన నిజమైన ప్రజా నాయకులకు గెలిపించారని చెప్పారు. పదవులు ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో, దేశంలో పేదవారికి అన్యాయం చేసే విధంగా విధానాలు తీసుకొస్తున్నారని వీటిని తిప్పుకొట్టేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ విధానాలతో దేశాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు చెందాల్సిన సంపద బడా బాబులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిమాట్లాడుతూ దేశంలో, రాష్ట్రశీ లో అప్పులు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు బలమైన ప్రజా పోరాటాలు చేయాలన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ అధినేత అసెంబ్లీలో ఉండకపోవడం సరినది కాదన్నారు. రాష్టానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు అసెంబ్లీ వేదికను ఉపయోగించాలన్నారు. ప్రభుత్వము ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఉద్యమాలు జరపాల్సిన బాధ్యత ప్రతిక్షలకు ఉందన్నారు. దేశంలో భూతులు తిట్టుకోవడంలో రాష్ట్రశీ నంబర్ వన్ గా ఉందన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బూతులు తిట్టుకుంటూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కవిత బి ఆర్ ఎస్ ను విడిపోయి గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల పై ఆరోపణలు చేస్తుందని చెప్పారు. ఇలాంటి పార్టీలకు బుద్ధి చెప్పడంతో పాటు సిపిఎం విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. భవిష్యత్ దేశానికి కమ్యూనిస్టులు అవసరమన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా అభిమానం గెలుచుకోవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సిపిఎం సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి .సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమకు అసలు ద్రోహి చంద్రబాబే

**ఆల్మట్టిని ఆపకుండా తాత్సారం చేసారు**

**పోతిరెడ్డిపాడును అడ్డుకున్న ఘనతా ఆయనదే**

**సీమకు మరణశాసనం రాసిందే చంద్రబాబు**

**క్యూసెక్కులు, టీఎంసీలకు తేడా సైతం మంత్రి నిమ్మల**

**వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి విమర్శలు**



**అమరావతి,జనవరి6(నినాదం)** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరో సారి జల వివాదంపై ఆరోప ణలు, విమర్శల పర్వం కొనసాగుతోంది.. గత ప్రభుత్వ అసమర్థత వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ప్రస్తుత ప్రభుత్వాలు చెబుతుండగా వైసీపీ సీనియర్ నేత ఈ వ్యవహారంపై హాట్ కామెంట్లు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేసిన మోసం బహిరంగ మయ్యిందని వైకాపా నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి దుయ్యబట్టారు.. ప్రాజెక్టుల విషయంలో క్యూసె క్కులు, టీఎంసీలకు మధ్య కనీస తేడా సైతం తెలియని వ్యక్తి మంత్రి నిమ్మల రామనాయుడని గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అలాంటి వ్యక్తికి రాయల సీమ ఎత్తిపోతల పథకం విలువ ఏలా తెలుస్తుందని ప్రశ్నించారు. మంగళ వారం మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడారు. రాయల సీమ లిఫ్టుతో ఎన్ని జీవితాలు ముడిపడి ఉన్నా యన్న విషయం మంత్రికి ఏం తెలుసని ప్రశ్నించారు. ... తెలియ దన్నారు. చంద్రబాబే రాయల సీమకు మరణ శాసనం రాశారని తెలిపారు. 1995లో ఆల్మట్టి డ్యాం నిర్మాణాన్ని ఆపలేదు. అప్పటినుంచే చంద్రబాబు రాయలసీమ విషయంలో కుట్రలు జరుపుతు న్నారని తెలిపారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్టుపై చంద్ర బాబు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అక్కడి ప్రజ లు సహించరన్నారు. ... పరిస్థితి దారుణంగా మారిందన్నారు. బ్రహ్మం సాగర్, గండికోట ప్రాజెక్టుల ను మాజీ సీఎం జగన్ పూర్తి చేశారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు రాయల సీమకు చేసిందేంటని ప్రశ్నిం చారు. మంత్రి నిమ్మలతో చంద్రబాబు మాట్లాడించిన మాటలను వెంటనే వెనక్కు తీసుకోవాలని రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని సంవత్సరంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాయల సీమ ప్రజల ఆవేదనను ముఖ్యమంత్రి చంద్రబాబు అర్థం చేసుకోవాలని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబుపై ఒత్తిడి చేసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై పనిచేసే కార్యక్రమాల్ని ఆపి వించానని తెలిపారని గడికోట శ్రీకాం త్ రెడ్డి అన్నారు.. గతంలో చంద్రబా బు ఎన్నోసార్లు విభిన్న కారణాలతో పనులను నిలిపివేశారని ఒకసారి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ లేకపోవ డంతో ఆపామని, మరలా ఇతర కార ణాలు చెప్పారని విమర్శించారు. అలానే మల్లి ప్రాజెక్టు ఎత్తు పెంపును కూడా ... గురించి, అలాగే ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వం స్టోరేజ్ సామర్థ్యం పెంచుతున్న విష యం పై ఏపీ ప్రభుత్వం స్పందించ డానికి సిద్ధంగా లేకపోవడం పై కూడా ప్రశ్నించారు. గత 20 సంవత్సరాల్లో కేవలం ... మాత్రమే నీటి విడుదలను ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. అనేక సంవత్సరా లుగా నీటి సమస్యతో కష్టపడుతున్న రాయలసీమ ప్రజలకు నీటి ఇబ్బంది ఇంకా కొనసాగుతోందని అతడు అభి ప్రాయపడ్డారు. అయితే, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు సామర్థ్యం పెంపు వల్ల అనేక ప్రాజెక్టులకు నీటి రావడంలో మార్పు లు చూపితే కూడా నిజానికి నీటి విడుదల విషయంలో సరైన సమాధా నాలు లేవని వ్యాఖ్యా నించారు. ఇక, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటిని విడు దల చేయడానికి 881 అడుగులు కావాలా న్నారు. కానీ, ఆ స్థాయికి నీటిని నిలుపకపోవడం వల్ల ఇబ్బం దులు కొనసాగుతున్నాయని శ్రీకాంత్ ప్రశ్నించారు. అంతేకాదు, నారాయణ పూర్, జూ రాల నిండిన తర్వాతే శ్రీశై లం నీళ్లు రావాల్సిన అవసరం ఉన్న ప్పటికీ.. ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోలేదన్న అనుమానం వ్యక్తం చేశా రు. నీటి విషయాలు, ప్రాజెక్టులను అమ లు చేసే విధానంలో సమ సమానతం లేదు అని, దిగువ రాష్ట్రాలకు ఎక్కువ హక్కులు ఉన్నట్లు భావిస్తున్నా మని కూడా ఆయన అభిప్రాయపడ్డారు. వైఎ స్ ఆర్, జగన్ ప్రభుత్వం తొలగించిన ప్రాజెక్టులను, నీటి పరిష్కార సమిచి తంగా జరగడం లేదని విమర్శించారు. మీరు వాదించే అంశాలను బట్టి మీరు చెబుతున్నది సరైనదేనా? అన్న ప్రశ్నను నేరుగా చంద్రబాబుకే వేశారు.. అయితే, ఎగువ ప్రాజెక్టులపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

# భోగాపురం పూర్తి చేసిన ఘనత బాబుదే

**అన్ని పనులు దగ్గరుండి చేయించిన చంద్రబాబు**

**వైకాపా పాత్ర కించిత్తు కూడా లేదన్న పట్టాభి**



**అమరావతి,జనవరి6(నినాదం) :** భోగాపురం విమానాశ్ర యానికి అనుమతులు తీసుకుని రావడంతో పాటు, పూర్తి చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుందని తెదేపా నేత పట్టాభిరామ్ అన్నారు. పట్టుదలతో విమానాశ్రయం పూర్తి చేయించిన చంద్రబాబు అభినదనీయుడన్నారు. అయితే దీనికి అను మతులు తెచ్చామంటూ వైకాపా అవాస్తవాలు ప్రచారం చేస్తోందని పట్టాభిరామ్ అన్నారు. 2016లోనే సైట్ క్లియరెన్స్ అనుమతులను సీఎం చంద్రబాబు సాధించారని చెప్పారు. భూసేకరణతో పాటు రైతులకు నష్టం జరగకుండా జీవో ఇచ్చారన్నారు. విమానాశ్రయానికి చంద్రబాబే అంకురార్పణ చేశారని వివరించారు. భోగాపురం విమానాశ్రయంపై పట్టాభి ప్రజెంటేషన్ ఇచ్చారు. భోగాపురం విమానాశ్రయానికి చంద్రబాబు ఎస్‌పీవీ ఏర్పాటు చేశారు. దీనికోసం అధికారులను నియమించారు. చంద్రబాబు క్రెడిట్ చోరీ చేస్తున్నట్లు వైకాపా పేటీఎం బ్యాచ్‌లు ఆరోపిస్తున్నాయి. వైకాపా పాత్ర ఇక్కడ ఏమీ లేకపోయినా తామే చేసినట్లు చెప్పుకొంటున్నారు. విమానాశ్రయం నిర్మాణాన్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు గతంలో వ్యాఖ్యానించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుంది. ఈ ప్రాజెక్టు వేగవంతానికి 2017లోనే స్టీరింగ్ కమిటీ ఏర్పాటైంది. కీలకమైన పర్యావరణ అనుమతులు తీసుకొచ్చాం' అని పట్టాభి వివరించారు.

# నిజామాబాద్ పేరు తొలగించి ఇందూరు పేరు పెట్టండి

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** ఇందూరు నగరంలోని 36వ డివిజన్‌లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమండ్ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ పేరు తీసివేసి ఇందూరు పేరు పెట్టాలని కార్యక్రమం నిర్వహించారు. 36వ డివిజన్ పరిధిలోని షాపుల వద్ద ఉన్న ఇతర పేర్లు తొలగించి, చారిత్రకమైన ఇందూర్ అనే పేరును ఉపయోగించాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అమండ్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ ఇందూరు అనేది కేవలం ఒక పేరు కాదు. ఇది ఈ ప్రాంత ప్రజల చరిత్ర, సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇందూరు అనే పేరు ప్రజల గుండెల్లో ఉన్న గౌరవం అని ఎంఐఎం నాయకులు ఇందూరు కాదు అంటూ చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజల భావోద్వేగాలను కించపరచడమే కాకుండా, ఈ ప్రాంత చరిత్ర పై దాడి చేసినట్లు అని తెలిపారు. ఇందూరు అనే పేరు మతపరమైన కాదు. ఇది శతాబ్దాలుగా ప్రజల నోట వినిపిస్తున్న చారిత్రక గుర్తింపు.

# టీమ్ వర్క్‌తో రాష్ట్ర బ్రాండ్ నిర్మాణం

**సీఎం చంద్రబాబు నాయుడు**



**అమరావతి,జనవరి6(నినాదం)** 2025 ఏడాదిలో పెట్టుబడులు అద్భుతంగా వచ్చా యని... అదే ఉత్సాహంతో 2026లో పనిచేయా లని మంత్రులు, అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. 2025లో అంతా కలిసి టీమ్ వర్క్ చేశామని... అందుకే మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. మంగళ వారం సచివాలయంలో సీఎం అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి మంత్రులు, అధికారులు అద్భుతంగా పని చేశా రంటూ కితాబిచ్చారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ తిరిగి వచ్చిందని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నా యని తెలిపారు. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని సీఎం అన్నారు. ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫలితాలు రావాలనే లక్ష్యంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశిం చారు.. విద్యుత్ రంగంలో అద్భుతంగా పనిచేశా మన్నారు. 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించా మని సీఎం వెల్లడించారు. రూ. 4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం చేసిన కృషి వల్లే డేటా సెంటర్లు వచ్చాయని సీఎం తెలిపారు. విద్యుత్ రంగంతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులు బాగా వచ్చాయన్నారు. దావోస్ సదస్సుకు వెళ్లామని.. ఏపీ బ్రాండ్ ప్రమోట్ చేయగలిగామని అన్నారు. అలాగే విదేశీ కంపెనీలను ఆకర్షించగలిగామని సీఎం తెలిపారు. గూగుల్ సెంటర్ ఏపీకి తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు. సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుందని... ఆ కిక్ కోసం అందరూ పని చేయాలని సూచించారు.

# రాయలసీమపై జగన్ మొసలి కన్నీరు

**సీమ ప్రాజెక్టులు అంటే ఎన్టీర్, చంద్రబాబు**

**మంత్రి నిమ్మల రామానాయుడు**




**అమరావతి,జనవరి6(నినాదం)**రాయల సీమపై జగన్, వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాయలసీమలో ఏ ప్రాజెక్టు, రిజర్వాయర్ పేరు చెప్పినా గుర్తుకువచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులే అని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్లలో రాయల సీమకు ఏం చేశావని అక్కడి ప్రజలే జగన్‌ను అడుగుతున్నారన్నారు. రాయ లసీమలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ తెలు గుదేశం పార్టీ హయాంలోనే ప్రారంభ మయ్యాయని తెలిపారు. ఐదు సంవత్స రాల పాలనలో సినిమా సెట్టింగులు వేసి ఉత్తుత్తి ప్రాజెక్టులు ప్రారంభిం చారంటూర్ అయ్యారు. రెండు రోజులు నుంచి వైసీపీ కరపత్రికలో అబద్దాలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాయల సీమ ప్రజలు మరింత ఆలోచనా పరులని, దిట్టలని... జగన్ అబద్దాలను వారు నమ్మరన్నారు. రాయలసీమ కోసం ఎన్టీఆర్ దూరదృష్టితో వ్యవహ రించారని గుర్తుచేశారు. రాయలసీమ కరవుకు సాగునీరే శాశ్వత పరిష్కా రమని ఎన్టీఆర్ వాటిని ప్రారంభిం చారని.. చంద్రబాబు వాటిని కొనసా గించారన్నారు. ఒక సీజన్‌కు నీటిని ఉపయోగించుకున్నాక కూడా ప్రాజెక్టు లలో 86 శాతం నీరు నిల్వ ఉందని తెలిపారు. 79 శాతం రాయలసీమలో నీటినిల్వ రెండవ క్రాప్ కోసం నిల్వ ఉందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రిజర్వాయర్లు కళకళలా దేవని.. నేడు చంద్రబాబు పాలనలో కూడా అలానే ఉన్నాయని చెప్పారు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకునే జగన్ రెడ్డి హంద్రీనీవాకు చెందిన 3500 క్యూసెక్కుల నీటిని ఎందుకు పంపింగ్ చేయలేదని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే మడకశిరకు కృష్ణా నీటిని తీసుకువెళ్ళా మని నిమ్మల రామానాయుడు చెప్పా రు. 2019 - 24లో ఐదేళ్లలో రూ.514 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలో రూ.3140 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. రాయలసీమ ప్రాజెక్టులు ఐదేళ్లలో నిర్లక్ష్యం చేశారని విమర్శిం చారు. ఫించా ప్రాజెక్టు తెగిపోయి దాని ప్రభావం అన్నమయ్య ప్రాజెక్టుపై పడు తుందని చెప్పినా జగన్ పట్టించు కోలేదని మండిపడ్డారు. వైసీపీ నేతల ఇసుక దోపిడీ కోసం ఫించా నుంచి వచ్చిన నీటితో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రాయలసీమకు వెళ్లి ఎవ్వరి నైనా పరామర్శించారా అంటూ నిలదీ శారు. నాడు చంద్రబాబు ఊరూవాడా తిరిగి బాధితులకు భరోసా, ధైర్యం ఇచ్చారన్నారు. అలగనూరు బ్యాలె న్సింగ్ రిజర్వాయర్ క్రుంగిపోయిందని అధికారులు చెబితే ఎందుకు పట్టించుకోలేదని జగన్‌ను నిలదీశారు. ఘోరకల్లు రిజర్వాయర్‌లో నీటిని నింపితేనే మిగిలిన ప్రాజెక్టులు నిండు తాయని.. అయినా ఆ ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వలేదని... అలాంటిది జగన్ ఎలా రాయలసీమ గురించి మాట్లాడుతారని మంత్రి ఆగ్ర హం వ్యక్తం చేశారు. అవుకు రిజర్వా యర్ బండ్ కూలిపోతే తాము వెంటనే బాగుచేశామని మంత్రి అన్నారు. రా యలసీమ ప్రాజెక్టుల భద్రత విషయం లో తుంగభద్ర ప్రాజెక్టు గేట్‌లు కొట్టు కుపోతే అక్కడికి కన్నమనాయుడును పంపారని గుర్తుచేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీరు ఉండగానే స్టాప్ లాక్ గేట్‌ను ఐదు రోజుల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎలాంజ్ పూల్‌కు ప్రమాద మని చెబితే ఎందుకు జగన్ మరమ్మ త్తులు చేయలేదని ప్రశ్నించారు. కూటమి వచ్చాక దానికి రూ.203 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతుల ఆదాయం పెంపు






**ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం**

**సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్**

**ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం**

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి,జనవరి6(నినాదం):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తెలిపారు. మంగళవారం విజయవాడ లోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ / రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసా యంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' నుంచి 'పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్' దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20?30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి, నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకర మని వివరించారు. ఖఓఐ=ూజ కింద హెక్టారుకు ?40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు ఎస్సీ,ఎస్టీ రైతులకు 55శాతం, ఇతర రైతులకు 45 శాతం సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై 'ఎఆర్ఎంపి' ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత కూటమిదే

**ప్రచారం చేసుకోవడం వైకాపాకు అలవాటే**

**మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ పిఎన్‌వి మాధవ్**



**విశాఖపట్నం, జనవరి 6 (నినాదం):** భోగాపురం ఎయిర్ పోర్ట్ ఘనత కూటమి ప్రభుత్వ విజయమని, ఈ ఘనత తమదే నంటూ ప్రచారం చేస్తున్న వైసీపీపై ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మండిపడ్డారు. ఏ పనిచేయని వైకా పాకు ఇలాంటి ప్రచా రాలు చేసుకో వడం అలవాటేనన్నారు. మంగళ వారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదే నని ఆయన స్పష్టం చేశారు. అందు లో ఏ మాత్రం సందేహం లేదన్నా రు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించి.. సంపద లేకుం డా చేశారని మండ పడ్డారు. ఇప్పుడన్నీ తామే చేశామని వైసీపీ నేతలు చెబుతారని ఆయన వ్యంగ్యం గా అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు వల్ల మంచి జరుగు తుందని.. దీనిని స్వాగతించాలని వైసీపీ నేతలను తాను కోరుతు న్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల నీటి ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల వాటా సమ స్యలు పరిష్కరించుకోవడానికి ట్రి బ్యునల్స్ ఉన్నాయని గుర్తు చేశారు. బచా వత్ ట్రిబునల్ కూడా సమావేశ మైందన్నారు. ఏదైనా రాష్ట్రాల్లో నీటి సమస్యలు, అభ్యంత రాలు ఉంటే.. ఆయా రాష్ట్రాల ము ఖ్యమంత్రులు చెబుతారని వివరిం చారు. ఆ సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీ ప్రభుత్వం వ్యూ హాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించింద న్నారు. అలాగే పాత ప్రాజెక్టులను పూర్తి చేసుకొని ముం దుకు వెళ్తోంద న్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు కెనాల్ పూర్తి చేసి.. కుప్పం వరకు నీళ్ల అందిసామని ఈ సందర్భంగా బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ప్రకటించారు. త్వరలోనే పురుషోత్తపట్నం పూర్తి స్థాయి పనులు ప్రారంభమవుతా యని.. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం అవుతున్నాయని తెలి పారు. ప్రాజెక్టులన్నీ పూర్తయితే.. ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని రాష్ట్ర బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# బ్లో ఔట్ వద్ద అదుపులో మంటలు

**95శాతం అదుపులో ఉన్నట్లు వెల్లడి**

**నిరంతరం నీటిని చిమ్మే ప్రయత్నం**

**అదుపులోకి రావడానికి మరో ఐదురోజులు**

**ఓఎన్‌జిసి అధికారుల వెల్లడి**




**అంబేడ్కర్ కోనసీమ, జనవరి 6 (నినాదం)** ఇరుసుమండ బ్లోఔట్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకు వచ్చేందుకు ఓఎన్జీసీ సిబ్బంది శాయశక్తుల కృషి చేస్తున్నారు. దీనిపై డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నిర్వహిస్తున్న మోరి - 5 వెల్ ఫీల్డ్‌పై ఓఎన్జీసీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. న్యూఢిల్లీకి చెందిన డైరెక్టర్ విక్రమ్ సక్సెనాతో సహా ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజ్‌మెంట్, క్రైసిస్ మేనేజ్‌మెంట్ టీమ్ నిపుణులతో కలిసి ఈ మంటలను నియంత్రించేందుకు కార్యాచరణ చేపట్టినట్లు వివరించింది. అధిక సామర్థ్యం ఉన్న వాటర్ పంపులను వినియోగించి.. సమీపంలోని నీటిపారుదల వనరుల నుండి తాత్కాలిక కాలువను రూపొందించడానికి పనులు చేపట్టినట్లు తెలిపింది. అందుకోసం సమగ్ర బ్లో అవుట్ నియంత్రణ ప్రణాళికను ఖరారు చేసినట్లు పేర్కొంది. అగ్నికీలల తీవ్రతను తగ్గించేందుకు నిపుణుల బృందం పని చేస్తోందని తెలిపింది. 600 మీటర్ల వ్యాసార్ధంలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి గాలి నాణ్యత, శబ్ద స్థాయిలను బృందం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని ఓఎన్జీసీ వెల్లడించింది. ఇంకోవైపు ఈ మంటలను గూడవల్లి పంట కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని మళ్లించి మంటలను అదుపుచేస్తున్నారు. రాజమండ్రి, నర్సాపురంలోని ఓఎన్జీసీ బృందాలు రంగంలోకి దిగాయి. బావిలో నుంచి ఒత్తిడి తగ్గించేందుకు తమ వంతు ప్రయత్నాలను ఓఎన్జీసీ బృందం ముమ్మరం చేసింది. ఎగసిపడుతున్న అగ్నికీలలు కొంత మేర తగ్గాయని అధికారులు వివరిస్తున్నారు. మరోవైపు న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం.. బ్లోఔట్ ప్రదేశానికి చేరుకుని మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే.. ఈ ఘటన ఎలా జరిగింది? ఎవరు బాధ్యులనే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. బ్లోఅవుట్ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఓఎన్జీసీ టెక్నికల్ డైరెక్టర్ విక్రమ్ సక్సేనా సంయుక్తంగా నిర్వహించిన మీడియా సమావేశంలో బ్లోఅవుట్ కట్టడి చర్యలు, భద్రతా పరిస్థితులపై స్పష్టత ఇచ్చారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కోనసీమలోని గ్యాస్ బ్లోఅవుట్ మరో ఐదు రోజులు పాటు కొనసాగే అవకాశం ఉందన్నారు. అయితే ఇప్పటికే 95 శాతం బ్లోఅవుట్‌ను విజయవంతంగా కట్టడి చేశామని, మిగిలిన గ్యాస్‌ను క్యాపింగ్ చేసేందుకు మరికొంత సమయం పడుతుందన్నారు..అయితే, బ్లోఅవుట్ కొనసాగినా ఎలాంటి ప్రాణహాని, ప్రమాదం ఉండదని, పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని విక్రమ్ సక్సేనా తెలిపారు. గ్యాస్ లీక్ ప్రాంతంలో ప్రస్తుతం వాటర్ అంబ్రెల్లా భద్రతా విధానం అమలు చేస్తున్నామని, ఐదు వైపులా నిరంతరం నీరు చిమ్ముతూ మంటలు చెలరేగకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భూభాగంలో మిగిలిన గ్యాస్‌ను పూర్తిగా నియంత్రించేందుకు రోజుకు అనేక టెక్నికల్ పరిశీలనలు, నిపుణుల సూచనలతో క్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇక, ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, ఒక్క ప్రాణి కూడా ప్రమాదానికి గురికాలేదని అధికారులు ధృవీకరించారు. బ్లోఅవుట్ కారణంగా కాలిపోయిన కొబ్బరి చెట్లు, దెబ్బతిన్న పంట భూములకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, మరో ఏడు రోజులు పాటు ఐదు వైపులా నీటిని చిమ్మే రక్షణ చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. బ్లోఅవుట్ పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం, ఓఎన్జీసీ నిపుణులు, కేంద్ర,రాష్ట్ర విభాగాలు నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తాయని వెల్లడించారు. ప్రస్తుతం 95శాతం కట్టడి కావడంతో ప్రమాద తీవ్రత గణనీయంగా తగ్గిందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు అధికారులు..

# బ్లో ఔట్‌పై సిఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

**పరిస్థితని సిఎంకు వివరించిన అధికారులు**

**పంట నష్టపోయిన కొబ్బరి రైతులకు తక్షణ సాయానికి ఆదేశం**





**అమరావతి,జనవరి6(నినాదం):** బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసు మండ బ్లో అవుట్ ప్రమాదంపై ఉన్నతాధికా రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. బ్లో అవుట్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితిని ముఖ్యమంత్రికి ఉన్నతాధికారులు వివరించారు. గ్యాస్ లీక్‌ను అరికట్టేందుకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను సీఎస్ విజయానంద్, హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు, సీఎంవో సహా ఇతర అధికారులు వివరించారు. ప్రమాద స్థలంలో ప్రస్తుత పరిస్థితి, ప్రజల రక్షణకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ఆయా గ్రామాల ప్రజలకు అందుతున్న సహాయ చర్యలపైనా అధికారులతో సీఎం మాట్లాడారు. ఇలాంటి ప్రమాదాలు జరిగిన సందర్భంలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతారని... వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితిని వివరించి అండగా నిలవాలని సూచించారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇళ్లు, ఊళ్లు వదలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని చెప్పారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి, ఇతరత్రా నష్టం జరిగిన వారికి నష్టపరహారం అందించే చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందించాలని సూచనలు చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి తరహా ఘటనలు తలెత్తకుండా ఓఎన్‌జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశ నిర్వహణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## రాజకీయ అవినీతికి
# శిక్ష ఏదీ ?

**సంపాదకీయం**

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయ డమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్తూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకనీ.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్దం కావాలి.

# సోయా కొనుగోళ్లపై ఆందోళన

**బిఆర్ఎస్ పిలుపుతో జిల్లా బంద్**

**స్వచ్ఛందంగా వాణిజ్య సంస్థల మద్దతు**

**మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అరెస్ట్**



**ఆదిలాబాద్,జనవరి6(నినాదం):** ప్రభుత్వం వెంటనే సోయా కొనుగోళ్ల చేపట్టాలని మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బంద్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో పట్టణంల వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించడానికి మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఈ బంద్ నిర్వహించారు. సోయా కొనుగోలులో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు, సరైన రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈక్రమంలో ఆర్టీసీ డిపో వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. జోగు రామన్నతో సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోయా కొనుగోలుపై బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. గత కొంత కాలంగా సోయా రైతులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ముఖ్యంగా సోయా కొనుగోలులో గిట్టుబాటు ధరలపై సరైన ఆధారిత విధానాలు లేకపోవడంపై పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బంద్‌కి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో బస్సుల రాకపోకలను నేతలు అడ్డుకున్నారు. ఆర్టీసీ డిపో వద్దకు పోలీసులు భారీగా చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా పలువురు నేతలను అరెస్టు చేశారు. జోగురామన్న తమ పోరాటాన్ని విస్తృతం చేయడంలో భాగంగా ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు మీడియాతో మాట్లాడారు. అన్నదాతలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుత విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. రైతన్నల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై తాము పోరాడుతుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రైతులు సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు న్యాయం చేసేవరకు తాము పోరాడు తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్న సమయంలో పోలీసులు భారీ బలగాలతో ఆర్టీసీ డిపో వద్దకు చేరుకున్నారు. ప్రజల మౌలిక హక్కులపై అడ్డగోలుగా ఇబ్బందులు కలిగించ కుండా జాగ్రత్త తీసుకోవాలని వారిని హెచ్చరించారు. అయితే, ఆందోళన చేస్తున్న జోగు రామన్నతో సహా మరి కొంత మంది నేతలను అరెస్టు చేశారు. ఈ ఘటనతో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనల నేపథ్యంలో జోగు రామన్నతో పాటు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, గులాబీ శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. తాము శాంతియుతం గా ధర్నా చేస్తుంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు


**మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా**



**కారకాస్,జనవరి6(నినాదం):** వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్లు కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరిం చింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్ హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷--లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోప ణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పూ చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

## పరకామణి కేసులో హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**ప్రమేయం ఉన్న పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆదేశం**



**అమరావతి, జనవరి 6 (నినాదం):** తిరుమలలో సంచలనం సృష్టించిన పరకామణి కేసులో ఏపీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసుపై మంగళవారం హైకోర్టులో విచార ణకు రాగా.. కేసు దర్యాప్తులో ముందుకు సాగాలని సీఐడీ, ఏసీబీని న్యాయస్థానం ఆదేశించింది. కౌంటింగ్ అంశంలో టేబుల్ ఏర్పాట్లపై సూచనలివ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ నివేదికలో స్పష్టంగా ఉందని.. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చోరీ కేసు మినహా సీఐడీ, ఏసీబీ దర్యా ప్తులో తేలిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగించుకో వచ్చని తేల్చిచెప్పింది. తదుపరి విచారణను హైకోర్టు జనవరి 8 వాయిదా వేసింది. కాగా.. ఈ కేసులో అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్‌తో పాటు నిందితుడు రవికుమార్ ఆస్తులను పరిశీలించిన ఎస్ఐ లక్ష్మీ రెడ్డికి కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణ లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ముగ్గురు పోలీసు అధికారులను పోలీస్ శాఖ వీఆర్‌కు పంపించింది. అయితే ఈ కేసుతో ప్రమేయం ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న హైకోర్టు ఆదేశాలతో ఈ ముగ్గురిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసుకు సంబంధించి కొన్ని పత్రాలను తారుమారు చేశారనే అభియోగాలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేస్తారా? లేదా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

**పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు**

**బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు**




**హైదరాబాద్,జనవరి6(నినాదం):** హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపిం చారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది. అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాం తం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన భూములను ఫోర్త్ సిటీకి ఉపయో గిస్తున్నారు. ఆ భూములపై హైకోర్టు అఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూము లుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసీ సమాజాలు ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా బిర్సాముండా, సంతాల్‌లు, తిరుగుబాటు చేశారు. జల్, జంగల్, జమీన్ కోసం సాయుధ పోరాటాలు చేశారు. తమపై సాగుతున్న అన్నిరకాల దోపిడీ, పీడనలను ఎదిరించారు. అనేకసార్లు ఓటమి చెందినా తమ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్న పరిస్థితులలో, తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటాలు నేటికీ కొనసాగిస్తూనే ఉన్నారు. జీవన పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు. ఆయా దేశాలలో కనీసపు చట్టాలు, హక్కులు కూడా లేవు.నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటు, తరతరాలుగా భావి తరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది.ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ ఏప్రిల్‌లో ప్రచురించిన స్టేటస్ ఆఫ్ ఆదివాసీ లైవ్లీహుడ్ రిపోర్ట్, 2021 ప్రకారం, భారతదేశంలోని ఆదివాసీ జనాభా ఆదివాసీయేతర జనాభాతో పోలిస్తే పేద జీవన ప్రమాణాలను కలిగి ఉంది. దేశ జనాభాలో 8.6% మంది షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) ఉన్నారు. వారిలో ఎక్కువ మంది ఃకొండలు మరియు అడవులుః తెగలుగా వర్గీకరించ బడ్డారు.ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ఆదివాసీ సంఘాలు అధికంగా నివసించే ప్రాంతాలను గుర్తించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తుంది. ఈ ప్రాంతాలలో వారిని, వారి గుర్తింపును పెంపొందించడానికి, వారిని అభివృద్ధి ప్రక్రియలో ఏకీకృతం చేయాలని నిర్దేశిస్తుంది. ఆర్టికల్ 275 రాష్ట్రాలకు ఆర్థిక కేటాయింపులు చేయడానికి స్పష్టమైన నిబంధనలను చేస్తుంది. ఆర్టికల్ 275 కింద నిధులతో కేంద్ర మద్దతు ఉన్న గిరిజన ఉప ప్రణాళి కలతో పాటు గిరిజన ప్రజల సంక్షమాన్ని ప్రోత్సహించడానికి అనేక నిర్దిష్ట కార్యక్రమాలు రూపొందించి అమలు చేయబడ్డాయి. అయితే, ఈ ప్రయత్నాల ఫలితాలపై చాలా తక్కువ సమాచారం అందుబాటులో ఉందని నివేదిక ఎత్తి చూపింది. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించ బడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయ బడుతున్నారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కూ లేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించు కున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించి పోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారి పోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచు కోని గిరిపల్లెలు నేటి ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికి పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. తెలంగాణలో గత కేసిఆర్ ప్రభుత్వం వీరి స్వయం పరిపాలనే లక్ష్యంగా ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసి ప్రత్యేక నిధులు కేటాయించింది. పోడు భూముల విషయంలోనూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుంది కూడా.పోడు చేసుకుంటున్న ఆదివాసీలపై, పోడు భూముల్లో ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించడం, దాడులు చేయడం, తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, తమ గుడిసెలు తొలగించవద్దంటూ అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేయడం అక్కడక్కడా చోటు చేసుకుంటు న్నాయి. 1/70, పీసా, అటవి హక్కుల చట్టం అమలు చేయాలని, ఏజెన్సీలో భూ దురాక్రమణపై కమిటీ వేయాలని,ఏజెన్సీ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా కలిపి స్వయం పాలన కల్పించాలని, ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులు సంపూర్ణంగా ఆదివాసీలకే కేటాయించాలని, గొండు, కోయ వారికి పదో తరగతి వరకు వారి మాతృభాషలోనే బోధన చేయాలని, జిఒనెం.3ని అమలు చేయాలని ఆదివాసీలు చేసే డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తూ, గిరిజన అభివృద్ధికి ఇతోధిక సంక్షమ కార్యక్రమాల అమలు అనివార్యంగా, అత్యవస రంగా చేయాల్సి ఉంది.



**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్, ఇండిపెండెంట్,**
**జర్నలిస్ట్, కాలమిస్ట్**
**9440595494**

### 'డ్యుయల్ డిగ్రీ కోర్సు'లతో
# యువతకు ఉజ్వల భవిష్యత్తు



నిన్నటి కంప్యూటర్–నానో యుగం దాటు తూ నేడు డిజిటల్ ఏఐ యుగంలోకి వేగం గా అడుగులు వేస్తూ ప్రపంచాన్ని కుగ్రా మంగా మార్చాం. అంతర్జాల సంకేతాలు అందని ప్రపంచ నరుడు కనిపించడం లేదు. వసుధైక కుటుంబ భావనలు విస్తరి స్తున్నాయి. యువత నైపుణ్య రెక్కలతో ప్రపంచమంతటా ఎగురుతున్నారు. ఒకే సబ్జెక్టును ఎంచుకొని చదవడానికి బదులుగా ఏక కాలంలో సమాంతరంగా రెండు లేదా అంతకన్న ఎక్కువ కోర్సులు చేయడం సర్వసాధారణం అయ్యింది. విద్యా సంస్థల్లో సాంప్రదాయ కోర్సులు చేయ డంతో పాటు ఆన్‌లైన్ కోర్సులు, ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రాల్లో కోర్సులు చేస్తూన్న నవ యువత తక్కువ సమయంలో ఎక్కువ కోర్సులు చేయడానికి యూజీసీ కూడా వెసులుబాటు కల్పించడం హర్షదాయకం. ఒకనాడు ప్రతి విద్యార్థి సీనియర్ సెకండరీ దశ తర్వాత తను ఎంచుకున్న సబ్జెక్ట్‌లో డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి వరకు పూర్తి చేసి ఉద్యోగ ఉపాధులు పొందారు. నేటి పోటీ ప్రపంచంలో అదనపు అర్హతలు, అవసర నైపుణ్యాలు, విభిన్న అంశాల్లో పరిజ్ఞానాలు పొందడం లాంటి అవకాశాలకు రెక్కలు తొడుక్కుం టూ ఆకర్షణీయ ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకుంటున్నారు. కామర్స్ విద్యార్థి డాటా అనాలిసిస్, ఆర్ట్స్ విద్యార్థి డిజిటల్ నైపుణ్యాలు, ఇంజనీరింగ్ విద్యార్థి ఫైనాన్స్–మెనేజ్‌మెంట్ కోర్సులను ఏకకా లంలో చేయడం సర్వసాధారణమయ్యింది.

**డ్యుయల్ డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న ఆదరణ:**

ఏకకాలంలో రెండు లేదా అంతకన్న ఎక్కువ కోర్సులను చేయడాన్ని "డ్యుయల్ డిగ్రీ" పద్ధతిగా యూజీసీ అనుమతించడం జరిగింది. యూజీసీ నియమ నిబంధనల ప్రకారం ఏకకాలంలో రెండు ఫుల్–టైమ్ కోర్సులు(వేరు వేరు టైం టేబుల్‌లతో) లేదా ఒక ఫుల్–టైం కోర్సులతో పాటు మరో ఆన్‌లైన్/ దూర విద్య కోర్సు లేదా రెండు ఆన్‌లైన్/ దూరవిద్య కోర్సులను చే యడానికి వెసులుబాటు కలిగింది. యూ జీసీ అనుమతించడంతో నేడు డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయడం సర్వసాధారణం అయ్యింది. డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయ డం వల్ల తక్కువ కాలంలో ఎక్కువ జ్ఞానా న్ని లేదా అవసర నైపుణ్యాలను పొందడం తో యువత విజ్ఞాన సమపార్జనకు వైవిధ్యభరిత దారులు తెరుచుకున్నాయి. డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేయడం వల్ల యువతకు ఉజ్వల ఉద్యోగ అవకాశాలు పెరగడం, అదనపు నైపుణ్యాలను స్వంతం చేసుకోవడం, ఆకర్షణీయ వేతనాలతో ఉద్యోగాలు పొందడం, ్రీర్ భద్రతకు ఢోకా లేకపోవడం, సమయాన్ని అద్భు తంగా సద్వినియోగం చేసుకోవడం, మన అవసరాలకు అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకొని ఏకకాలంలో పలు కోర్సులు చేయడం లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి.

**డ్యుయల్ డిగ్రీ కోర్సులకు రెక్కలు:**

డ్యుయల్ డిగ్రీ పద్ధతిలో మనం చేయవలసిన డిగ్రీ కోర్సులను ఎంపిక చేసుకోవడం అత్యంత ప్రధానమని తెలుసుకోవాలి. సైన్స్ విద్యార్థి తను చేస్తున్న డిగ్రీతో పాటు డాటా సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, పర్యావరణ విజ్ఞానం, అదనపు స్కిల్స్ పొందడం లాంటివి చేయవలసి వస్తున్నది. కామర్స్ విద్యార్థి ఎకనమిక్స్, ఫైనాన్స్, బిజినెస్ అనాలిసిస్, ఎంబిఏ, కార్పొరేట్, బ్యాంకింగ్ లాంటి కోర్సులు చేయడం కనీస అర్హత అవుతున్నాయి. హుమానిటీస్ విద్యార్థి ఏకకాలంలో జర్నలిజం, పబ్లిక్ పాలసీ, సైకాలజీ, డాటా అనాలిసిస్, డిజిటల్ మీడియా లాంటి డ్యుయల్ డిగ్రీ కోర్సులు చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మేనేజ్‌మెంట్, ఎకనమిక్స్, ఎంబిఏ, ఎంటర్‌ప్రైనర్‌షిప్, ఐపి కోర్సులు, హెచ్‌ఆర్/లీడర్‌షిప్ కోర్సులు చేయడం సాధారణం అయ్యింది. మనం చేస్తున్న ప్రధాన కోర్సుతో పాటు తత్సమాన స్కిల్–ఆధార కోర్సులు, టెక్నికల్ కోర్సుతో మేనేజ్‌మెంట్ కోర్సులు, థియరీ కోర్సులతో అప్లికేషన్–ఆధార కోర్సులు చేయడం నేడు పెరిగి పోయింది.

**ప్రాధాన్యం కలిగిన డ్యుయల్ డిగ్రీ కోర్సులు:**

నేడు వివిధ యూనివర్సిటీలు, సంస్థలు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, ఓపెన్ అండ్ డిస్టేన్స్ లెర్నింగ్ పద్యతులు నవ యువతకు వరంగా మారాయి. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో పలు డ్యుయల్ డిగ్రీ కోర్సులను చేస్తున్న యువత తమ ఉద్యోగ అవకా శాలను పలు రెట్లు పెంచుకుంటున్నారు. నేడు అత్యున్నత ఐఐటీల నుంచి సాధారణ యూనివర్సిటీలు లేదా ఓపెన్ యూనివర్సిటీల వరకు అన్ని సంస్థలు డ్యుయల్ డిగ్రీ కోర్సులను యువతకు అందుబాటులో ఉంచాయి. నేడు డ్యుయల్ డిగ్రీ వేదికగా లీడర్‌షిప్, కన్సల్టేషన్, ఫైనాన్స్, టెక్నాలజీ, పబ్లిక్ పాలసీ లాంటి రంగాలతో ఆకర్షణీయ ఉద్యోగ అవకాశాలు పెరిగాయని గమనించాలి. మనం చేస్తున్న కోర్ సబ్జెక్ట్ కోర్సులతో పాటు సమాంతరంగా మనకు అవసరమైన మరో కోర్సును ఎంపిక చేసుకొని పూర్తి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. బిటెక్‌తో బిబిఏ/ బిఏ, బికామ్‌తో సిఏ, బిఏఅబశ్రీశ్రీతో సైన్స్ లేదా కామర్స్ కోర్సులు, ఎల్ఎల్‌బితో బిబిఏ/బికామ్, కోర్ డిగ్రీతో పాటు ఎంబిఏ చేయడానికి యువత ముందుకు రావాలి.మన ్రీర్ ముందుకు సాగడానికి, మన ప్రతిభను సానబెట్టుకోవడానికి, ఉద్యోగాలు చేస్తూనే అదనపు అర్హతలు పొందడానికి, నూతన టెక్నాలజీ లేదా నైపుణ్యాలను పొంచడానికి, ప్రపంచ పోటీని తట్టుకొని సగర్వంగా నిలవడానికి డ్యుయల్ డిగ్రీ కోర్సులు ఉపయోగపడతున్నాయని గమనించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేయాలని కోరుకుందాం. ఒక వ్యక్తి విజ్ఞాన–నైపుణ్య శక్తి కలిగిన వ్యవస్థగా రూపాంతరం చెందడానికి డ్యుయల్ డిగ్రీ పద్ధతులను సద్వినియోగం చేసుకుంటూ యువభారతం నైపుణ్య భారతంగామారాలి. యువభారతం శక్తియుక్తులకు చిరునామాగా మారాలి.

# పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయిందా...



## అయితే ఈ హెర్బల్ టీలను సేవించండి..!

**మనం బరువు తగ్గడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటాం. కఠిన ఆహార నియమాలను పాటించడంతోపాటు రోజూ వ్యాయామం చేయడం, క్యాలరీలను తక్కువగా తీసుకోవడం ఇలా అనేక రకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటాం. ఇలా చేయడం వల్ల శరీర బరువు తగ్గుతుంది. అయితే కొందరిలో కాళ్లు, చేతులు వంటి ఇతర భాగాల్లో కొవ్వు కరిగినప్పటికీ పొట్ట భాగంలో మాత్రం కొవ్వు తగ్గదు. దీంతో వారు పొట్ట భాగంలో కొవ్వు కరగక అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారు. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం అంత మంచిది కాదు. దీని వల్ల హృదయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలా పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి ఇబ్బందులు పడే వారు వ్యాయామం చేయడం, చక్కటి ఆహారాన్ని తీసుకోవడంతోపాటు హెర్బల్ టీలను తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు వేగంగా కరుగుతుంది. ఈ హెర్బల్ టీ లు కొవ్వును తగ్గించడంలో, శరీరాన్ని డిటాక్సిఫికేషన్ చేయడంలో ఎంతగానో సహాయపడతాయి.**

**గ్రీన్ టీ..**

గ్రీన్ టీ లో కాటెకిన్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి పొట్ట చుట్టూ పేరుకుపోయిన మొండి కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి, గ్రీన్ టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ ఉండే కొవ్వు తగ్గుతుందని అధ్యయనాలు కూడా చెబుతున్నాయి. గ్రీన్ టీని తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కరగడంతో పాటు కాలేయంలో అధికంగా ఉండే కొవ్వు కూడా కరుగుతుంది. పెప్పర్‌మెంట్ టీని తీసుకోవడం వల్ల శరీర బరువుతో పాటు పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కూడా కరుగుతుంది. అంతేకాకుండా దీనిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. ఈ టీని తీసుకోవడం వల్ల గుండెల్లో మంట తగ్గుతుంది. నిద్రలేమి సమస్య తగ్గుతుంది.



చర్మ ఆరోగ్యంతో మెరుగుపడడంతో పాటు చర్మం సహజమైన మెరుపును సొంతం చేసుకుంటుంది. ఈ టీని తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. కనుక బరువు తగ్గాలనుకునే వారు రోజులో ఎప్పుడైనా ఈటీని తీసుకోవచ్చు.

**పసుపు టీ..**

శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడానికి కారణం మెటబాలిక్ సిండ్రోమ్. పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల జీవక్రియలో మార్పులు వస్తాయి. ఇది క్రమంగా మెటబాలిక్ సిండ్రోమ్ కు దారి తీస్తాయి. కనుక పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా ఉన్నవారు రోజూ పసుపు టీని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పసుపు టీని తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిడ్ స్థాయిలు తగ్గుతాయి. పొట్ట చుట్టూ ఉండే కొవ్వు ఉండే కొవ్వు కరుగుతుంది. అంతేకాకుండా శరీరంలో జీవక్రియల వేగం పెరుగుతుంది. నిమ్మకాయ, దాల్చిన చెక్క టీని తీసుకోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు వేగంగా కరుగుతుంది. కొవ్వును కరిగించే ప్రభావవంతమైన పానీయాల్లో నిమ్మకాయ టీ ఒకటి. నిమ్మకాయలో విటమిన్ సి, పెక్టిన్ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు కొవ్వును కరిగించడంలో కూడా సహాయపడతాయి. ఇక దాల్చిన చెక్క ఆకలిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో మనం సులభంగా శరీర బరువును అదుపులో ఉంచుకోవచ్చు.

**తులసి టీ..**

తులసి ఆకులు శరీర జీవక్రియను ప్రేరేపిస్తాయి. జీవక్రియ ఎంత వేగంగా జరిగితే క్యాలరీలు అంత ఎక్కువగా బర్న్ అవుతాయి. దీంతో శరీరంలో ఉండే కొవ్వు నిల్వలు కూడా తగ్గుతాయి. కనుక తులసి టీని తీసుకోవడం వల్ల జీవక్రియ సహజంగా మెరుగుపడి పొట్ట చుట్టూ ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ టీని తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే విషాలు కూడా తొలగిపోతాయి. పొట్ట చుట్టూ అధికంగా ఉండే కొవ్వు మన శరీర అందాన్ని తగ్గించడంతో పాటు అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. కనుక ఈ పొట్ట చుట్టూ కొవ్వు అధికంగా ఉన్న వారు, బరువు తగ్గాలనుకునే వారు ఈ హెర్బల్ టీలను తమ రోజు వారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల మంచి ఫలితాలను, చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చు.

## ఆరోగ్యకరమైన ఆహారం పేరుతో

# అనారోగ్యం

మన దేశ వైవిధ్య సంస్కృతిలో ఆహారం కూడా ఒక భాగం. చిన్న చిన్న పచ్చళ్ల నుండి గొప్ప గొప్ప వంటకాలను ఎన్నో తయారు చేస్తూ ఉంటాం. అయితే మన ఆహారాల్లో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా, ప్రోటీన్లు తక్కువగా ఉంటాయి. అలాగే అనారోగ్య కరమైన కొవ్వులు కూడా ఎక్కువగా ఉంటాయి. అయితే ప్రస్తుత కాలంలో ఈ ధోరణి తగ్గిందనే చెప్పవచ్చు. రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే దిశగా మనలో మార్పు వచ్చిందనే చెప్పవచ్చు. అయితే మనలో చాలా మంది ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పి అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటున్నారని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన ఆహారమే అయినప్పటికీ ఇది అన్ని వేళలా మన ఆరోగ్యానికి మేలు చేయదని వైద్యులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యం మీద స్పృహతో మనలో చాలా మంది ఇప్పుడు మంచి ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీంతో మార్కెట్ లో ఆరోగ్యకరమైనది అని చెప్పి హాని కలిగించే ఆహారాన్ని అమ్ముతున్నారు. కొన్ని సార్లు ఈ ఆహారం అనుకున్న దానికంటే కూడా మరీ అధ్వాన్నంగా ఉంటుందని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం పేరుతో మనం తీసుకుంటున్న అనారోగ్యకరమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



**సోయాచంక్స్..**

మొక్క ఆధారిత ప్రోటీన్ లభించే ఆహారాల్లో సోయాచంక్స్ కూడా ఒకటి. దీనిలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందన్న సంగతి మనకు తెలిసిందే. అయితే ప్రస్తుత కాలంలో సోయా చంక్స్ ప్రోటీన్ వనరుగా మార్కెట్ చేయబడడం లేదు. సోయా ఆధారిత ఆహారాలు మనకు మేలు చేసేవే అయినప్పటికీ సోయా చంక్స్ ను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. టోఫు లేదా టెంపే వంటి వాటితో పోలిస్తే సోయాచంక్స్ తక్కువ ప్రోటీన్ ను, తక్కువ ఆరోగ్యప్రయోజనాలను కలిగి ఉంటాయి. పాలక్ పనీర్ ను ఇష్టపడని వారు ఉండరనే చెప్పవచ్చు. అధిక ప్రాధాన్యత కలిగిన వంటకాల్లో ఇది కూడా ఒకటి. అయితే పాలకూరలో ఆక్సలైట్లు ఉంటాయి. ఇవి ఇనుము, క్యాల్షియం శోషణను అడ్డుకుంటాయి. దీనిని పనీర్ తో కలిపి తీసుకున్నప్పుడు పనీర్ లో ఉండే క్యాల్షియంను శరీరం గ్రహించకుండా పాలకూర అడ్డుకుంటుంది. కనుక పాలక్ పనీర్ కు బదులుగా పాలకూరను, పనీర్ ను విడివిడిగా వండుకోవడం మంచిది.

**తందూరీ చికెన్ లేదా తందూరీ పనీర్..**

తందూరీ చికెన్ ను లేదా పనీర్ ను నూనెలో వేయించకుండా తయారు చేస్తారు. కనుక దీనిని ఆరోగ్యకరమైనదిగా తీసుకోవడం వల్ల అధిక ప్రోటీన్ లభిస్తుందని భావిస్తారు. కానీ బయట రెస్టారెంట్ లలో, హోటల్స్ లో దీనిని కల్తీ నూనె, కృత్రిమ రంగులతో తయారు చేస్తారు. కనుక దీనిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కలిగే మేలు కంటే హానే ఎక్కువగా ఉంటుంది. ఇన్‌స్టాంట్ ఉప్మా, ఓట్స్, దోశ వంటివి మనకు మార్కెట్ లో లభిస్తున్నాయి. ఇవి అప్పటికప్పుడు తయారు చేసుకోవడానికి చాలా చక్కగా ఉంటాయి. కానీ వీటిలో ఉప్పు, చక్కెరను అధికంగా కలుపుతారు. అలాగే ఇవి పాడవకుండా ఉండడానికి వాటిలో స్టెబిలైజర్లు, శుద్ధి చేసిన పిండిని కూడా ఎక్కువగా కలుపుతారు. కనుక వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

**మల్టీగ్రెయిన్ పిండి..**

మల్టీగ్రెయిన్ పిండిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అయితే మార్కెట్ లో లభించే మల్టీ గ్రెయిన్ పిండిలో తక్కువ మొత్తంలో తృణధాన్యాలు ఉంటాయి. ఓట్స్, జొన్నలు వంటి వాటిని శుద్ధి చేసిన పిండిని ఎక్కువగా కలుపుతారు. దీనిని తీసుకోవడం వల్ల మనకు ఎటువంటి లాభం ఉండదు. మల్టీ గ్రెయిన్ పిండి కావాలనుకునే వారు సొంతంగా తృణధాన్యాలను కొనుగోలు చేసి పిండి ఆడించి వాడుకోవడం మంచిది. మనకు మార్కెట్ లో లస్సీ, మింట్ దహీ వంటి స్నాక్స్ లభిస్తూ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని చాలా మంది భావిస్తారు. కానీ వాటిలో ఉప్పు, చక్కెరలు, స్టెబిలైజర్లు ఎక్కువగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. వీటిని ఇంట్లోనే తయారు చేసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. ప్రకృతి అందించే ఆహారాలన్నీ కూడా మన ఆరోగ్యానికి మేలు చేసేవే. అయితే వాటిని తీసుకునే విధానం, పరిమాణాన్ని బట్టి మనకు ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునే విషయంలో చాలా జాగ్రత్త వహించాలని వైద్యులు చెబుతున్నారు.

---

## మార్కెట్

### జామ్‌నగర్ రిఫైనరీకి

# రష్యా చమురు కార్గోలు..

### ఖండించిన రిలయన్స్ ఇండస్ట్రీస్






గుజరాత్‌లోని జామ్‌నగర్ రిఫైనరీకి రష్యా నుంచి చమురు కార్గోలు వస్తున్నాయంటూ తెగ ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందించింది. జామ్‌నగర్ రిఫైనరీకి రష్యా చమురు కార్గోలు అంటూ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించింది. 'రష్యన్ చమురుతో నిండిన మూడు నౌకలు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన జామ్‌నగర్ శుద్ధి కర్మాగారానికి వెళ్తున్నాయి' అంటూ బ్లూమ్‌బర్గ్‌లో వచ్చిన వార్తలు అవాస్తవమని స్పష్టం చేసింది. 'రష్యా చమురుతో ఉన్న మూడు నౌకలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జామ్‌నగర్ రిఫైనరీకి బయల్దేరాయంటూ బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అది అవాస్తవం. అందులో ఎలాంటి నిజం లేదు. గత 3 వారాల్లో జామ్ నగర్ రిఫైనరీకి ఎలాంటి రష్యన్ చమురు కార్గోలు రాలేదు. జనవరిలోనూ రష్యా చమురు డెలివరీలను మేం ఆశించడం లేదు. పారదర్శక జర్నలిజం చేస్తున్నామని చెప్పుకునే బ్లూబర్గ్.. మా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా తప్పుడు కథనాలు రాయడం బాధాకరం' అని రిలయన్స్ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. 1999 డిసెంబర్ 28న రిలయన్స్ జామ్ నగర్ రిఫైనరీ స్థాపించారు. ప్రారంభంలో దీని భవిష్యత్ మీద పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతుల్లేవని అంతర్జాతీయ నిపుణులు పెదవి విరిచారు. కానీ, రిలయన్స్ ఫౌండర్ ధీరూభాయ్ అంబానీ ఆ అనుమానాలను కొట్టిపారేస్తూ కేవలం 33 నెలల్లోనే రిఫైనరీ నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రిఫైనింగ్ హబ్‌గా ఎదిగింది. భారత ఇంధన సరఫరా, ఎగుమతుల్లో ఈ రిఫైనరీ కీలక పాత్ర పోషిస్తోంది.

## అమెజాన్ పేలో ఎఫ్‌డీ

# సేవలు.. 8% వరకు వడ్డీ






ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్‌కు చెందిన ఆర్థిక సేవల విభాగం అమెజాన్ పే కొత్త సర్వీసులను ప్రారంభించింది. ప్రస్తుతం యూపీఐ, బిల్ పేమెంట్స్ వంటి సేవలందిస్తున్న అమెజాన్ పే.. కొత్తగా ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో పెట్టుబడులు పెట్టే అవకాశం కల్పిస్తోంది. ఇందుకోసం నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకులతో జట్టు కట్టింది. అమెజాన్ పేలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడానికి ప్రత్యేకంగా సేవింగ్స్ ఖాతా తెరవాల్సిన అవసరం లేదు. అమెజాన్ పే యాప్ ద్వారానే సులువుగా అధిక వడ్డీ రేటుకు ఎఫ్‌డీ చేయొచ్చు. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, స్లైస్, ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో పాటు శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్‌తో అమెజాన్ పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. రూ.1000 మొదలుకొని ఎంతైనా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయొచ్చని అమెజాన్ పే తెలిపింది. వార్షికానికి 8 శాతం వరకు వడ్డీ పొందొచ్చని పేర్కొంది. మహిళా ఇన్వెస్టర్లకు శ్రీరామ్ ఫైనాన్స్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 0.5 శాతం అదనపు వడ్డీ లభిస్తుందని పేర్కొంది. భాగస్వామ్య బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ కింద రూ.5 లక్షల వరకు బీమా హామీ ఉంటుందని అమెజాన్ పే వెల్లడించింది. అమెజాన్ యాప్‌లోని 'అమెజాన్ పే' సెక్షన్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. టర్మ్స్ అండ్ కండీషన్స్‌ను పూర్తి చేశాక.. నచ్చిన ఆర్థిక సంస్థను, డిపాజిట్ కాలవ్యవధిని ఎంచుకోవచ్చు. వడ్డీ రేట్లు ఏ బ్యాంకులో ఎక్కువ ఉన్నాయో పోల్చి చూసుకోవచ్చు. ఎలాంటి పత్రాలు అవసరం లేకుండా పూర్తిగా డిజిటల్ ప్రక్రియలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయొచ్చని అమెజాన్ పే తెలిపింది.

# అవాంఛిత కాల్స్ ఎందుకు ఆపలేదు?

అవాంఛిత (స్పామ్) కాల్స్, మెసేజ్‌లను నియంత్రించడంలో విఫలమైన టెలికాం ఆపరేటర్లపై నియంత్రణ సంస్థ ట్రాయ్ రూ.150 కోట్ల జరిమానా విధించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. 2020 నుంచి మూడు సంవత్సరాల కాలానికి విధించిన ఈ జరిమానాను, టెలికాం ఆపరేటర్లు సవాల్ చేశారు. స్పామ్ కాల్స్‌పై వినియోగదారులు ఫిర్యాదు చేసినా.. ఏం చర్య తీసుకున్నారు, పరిష్కరించారా వంటివి తేలకుండానే.. ఆయా ఫిర్యాదులను సంస్థలు తప్పుగా మూసివేసినట్లు సమాచారం. నిబంధనల ప్రకారం స్పామ్ కాల్స్/మెసేజ్‌లు వచ్చిన టెలికాం కనెక్షన్‌లపై కంపెనీలు చర్యలు తీసుకోనందునే, వాటిపై ట్రాయ్ జరిమానా విధించినట్లు తెలుస్తోంది. చర్యలు తీసుకునే అవకాశం ఉన్న నిబంధనలను పాటించని టెలికాం ఆపరేటర్లపై ట్రాయ్ జరిమానాలు విధిస్తుంది. నిబంధనల ప్రకారం.. లైసెన్స్ పొందిన సేవా ప్రాంతానికి ఒక టెలికాం ఆపరేటర్‌పై నెలకు రూ.50 లక్షల వరకు జరిమానా విధించొచ్చు. గత ఏడాది కాలంలో 21 లక్షలకు పైగా స్పామర్ల కనెక్షన్‌లను ట్రాయ్ తొలగించింది. లక్షకు పైగా సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేసింది. 2024 ఆగస్టు 13న జారీ చేసిన ఆదేశాల ఫలితంగా 2024 సెప్టెంబరులో 18.8 లక్షల స్పామర్ల కనెక్షన్‌లను తొలగించగా, 1150 సంస్థలను బ్లాక్‌లిస్ట్ చేశారు. సాధారణ మొబైల్ నంబర్ల నుంచి వస్తున్నాయ్ మొబైల్‌లో ఏ నెట్‌వర్క్ వినియోగ దారు అయినా అవాంఛిత కాల్స్/ఎస్ఎంఎస్‌లను వద్దనుకుంటే, డీఎన్‌డీ యాప్‌లో నమోదవ్వాలి. నెట్‌వర్క్ సంస్థలు కూడా ప్రత్యేకంగా ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. ట్రాయ్ వద్ద నమోదైన టెలీమార్కెటింగ్ సంస్థలు ఈ విషయంలో నిబంధనలను పాటిస్తున్నా, నమోదు కాని పలు సంస్థలు, వ్యక్తులు.. 10 అంకెల సాధారణ మొబైల్ నంబర్ల నుంచి ఇటువంటి కాల్స్, మెసేజ్‌లు చేయడం ఇబ్బందిగా మారుతోంది. దీనిపైనే అధిక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇలాంటి కాల్స్/ఎస్ఎంఎస్ వచ్చిన 7 రోజుల లోపు కూడా ట్రాయ్‌కు ఫిర్యాదు చేయొచ్చు.

## అదానీ ₹1000 కోట్ల ఎన్‌సీడీలు

# ఇష్యూ.. 45 నిమిషాల్లోనే ఉఫ్!





అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడో విడత నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల పబ్లిక్ ఇష్యూకు అనూహ్య స్పందన లభించింది. మొత్తం రూ.1000 కోట్ల విలువైన ఎన్‌సీడీల జారీ ప్రారంభమైన 45 నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తయ్యింది. ప్రాథమిక ఇష్యూ పరిమాణం రూ.500 కోట్లు కాగా.. 10 నిమిషాల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అయ్యింది. గ్రీన్ షూ ఆప్షన్‌తో (స్పందన ఆధారంగా) కలిపి మొత్తం వెయ్యి కోట్ల రూపాయల ఎన్‌సీడీల సబ్‌స్క్రిప్షన్ గంటలోపే పూర్తయ్యింది. నేడు (జనవరి 6న) ప్రారంభమైన ఈ ఇష్యూ జనవరి 19న ముగియనుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో ఈ ఎన్‌సీడీలను నమోదు చేయనున్నారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ విధానం కింద తొలుత దరఖాస్తు చేసుకున్నవారికి ఎన్‌సీడీల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వార్షికంగా ఈ ఎన్‌సీడీలపై 8.9% ప్రతిఫలాన్ని సంస్థ ఆఫర్ చేస్తోంది. ఇక్రా, కేర్ రేటింగ్స్ నుంచి AA- (స్టేబుల్ అవుట్‌లుక్) రేటింగ్ పొందింది. ఇదే రేటింగ్ కలిగిన బాండ్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే అధిక ప్రతిఫలం ఇస్తుండడంతో రిటైల్ మదుపర్లు కొనుగోళ్లకు పోటీపడ్డారు. గతేడాది జులైలో కూడా రూ.1000 కోట్ల విలువైన ఇష్యూలను అదానీ ఎంటర్‌ప్రైజెస్ జారీ చేసింది. అప్పట్లో తొలి మూడు గంటల్లోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం గమనార్హం. తాజా ఎన్‌సీడీల జారీ ద్వారా వచ్చే నిధుల్లో 75 శాతం రుణాల చెల్లింపులకు, మిగిలినది సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. ఈ ఎన్‌సీడీలు 24, 36, 60 నెలల వ్యవధితో తీసుకొచ్చారు. త్రైమాసికానికి, ఏటా, ఏక మొత్తంలో వడ్డీ చెల్లింపు ఆప్షన్లతో తీసుకొచ్చారు. మౌలిక వసతుల కల్పనలో ప్రస్తుతం అదానీ గ్రూప్ వేగంగా విస్తరిస్తోంది. ఇటీవలే ఆ సంస్థ నిర్మించిన నవీ ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఇటీవల ప్రారంభమైంది. విశాఖలో గూగుల్‌తో కలిసి డేటా సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు దేశమంతటా పలు రోడ్డు ప్రాజెక్టులను నిర్వహిస్తోంది.

# ఎల్ఐసీ నుంచి జీవన్ ఉత్సవ్ సింగిల్ ప్రీమియం ప్లాన్

ప్రభుత్వరంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ పేరిట సింగిల్ ప్రీమియం ప్లాన్‌ను ప్రకటించింది. జనవరి 12 నుంచి దీని విక్రయాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీలకు మంగళవారం సమాచారం ఇచ్చింది. నాన్ పార్టిసిపేటింగ్, నాన్‌లింక్డ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, పూర్తి జీవితకాలానికి బీమా అందించే ప్లాన్ ఇది. ప్రీమియం, ఇతర వివరాలు వెల్లడించలేదు. జీవన్ ఉత్సవ్ పేరిట రెండేళ్ల క్రితం ఓ పాలసీని ఎల్ఐసీ తీసుకొచ్చింది. దానికే మార్పులు చేసి సింగిల్ ప్రీమియంగా తీసుకొచ్చే అవకాశం ఉంది. ఒకసారి పాలసీని కొనుగోలు చేస్తే జీవితాంతం ఆదాయం పొందొచ్చన్న మాట. మరోవైపు లాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరించుకునే అవకాశం కల్పిస్తూ ప్రత్యేక పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఎల్ఐసీ చేపట్టింది. ప్రీమియం చెల్లింపుల గడువు దాటి, కాలవ్యవధి పూర్తికాని పాలసీలను ఈ కార్యక్రమంలో భాగంగా పునరుద్ధరించుకోవచ్చు. జనవరి 1 నుంచి మార్చి 2 వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఇందులోభాగంగా ఆలస్య రుసుము విషయంలోనూ రాయితీ ఇస్తున్నట్లు ఎల్ఐసీ ప్రకటించింది. నాన్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లపై గరిష్ఠంగా 30 శాతం (రూ.5వేల వరకు), మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్లపై నూరు శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయి ఐదేళ్లు లేదా అంతకంటే తక్కువ సమయం ఉన్న పాలసీలను మాత్రమే పునరుద్ధరించుకోవచ్చని ఎల్ఐసీ స్పష్టం చేసింది.







# నష్టాల్లో ముగిసిన సూచీలు.. రిలయన్స్ 4%, ట్రెంట్ 8% డౌన్

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలున్నా.. అమెరికా నుంచి కొత్త టారిఫ్ భయాలు మన మార్కెట్లను వెంటాడాయి. ప్రధాన షేర్లయిన రిలయన్స్, ట్రెంట్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఆంక్షల వేళ రష్యా చమురును రిలయన్స్ దిగుమతి చేసుకుంటోందంటూ వచ్చిన కథనాలతో కంపెనీ షేర్లు ఒత్తిడికి లోనయ్యాయి. ఈ వార్తలు అవాస్తవం అంటూ సంస్థ ఖండించినప్పటికీ.. కంపెనీ షేర్లు ఇంట్రాడేలో 5 శాతం మేర నష్టపోయాయి. చివరికి 4.39 శాతం నష్టంతో 1508.90 వద్ద ముగిశాయి. క్యూ3 ఆదాయ అంచనాలు అందుకోవడంలో విఫలమైన నేపథ్యంలో ట్రెంట్ షేర్లు 8.46 శాతం నష్టపోయి రూ.4055 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 85,331.14 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,439.62) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,900 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 376.29 పాయింట్ల నష్టంతో 85,063.34 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 71.60 పాయింట్ల నష్టంతో 26,178.79 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 61.84 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,449 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సెన్సెక్స్ టాప్ లూజర్స్: ట్రెంట్, రిలయన్స్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

సెన్సెక్స్ టాప్ గెయినర్స్: ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీ

# వెనుజులాపై అమెరికా దాడిని ఖండించండి

**అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి.**

**సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్**




**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం):**వెనిజులా పై అమెరికా నిర్బంధాన్ని ఖండిస్తూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మంగళవారం ఉదయం 9 గంటలకు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హోటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం, కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ వెనిజులా దేశ సార్వభౌమాధికారాన్ని కాలరాస్తూ ఆ దేశ అధ్యక్షుడైన మధురో, ఆయన భార్య ను అమెరికా బలగాలు నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచవ్యాప్తంగా వెనుజులాకు మద్దతుగా పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఒక స్వతంత్ర దేశ నేతను నిర్బంధించే దమ్ము తమకే ఉన్నదన్న అహంకారాన్ని అమెరికా వెల్లడించిందని వెనిజులాలోని చమురు నిక్షేపాలను దోచుకోవడమే ట్రంప్ అమెరికా అసలు లక్ష్యం అని తెలిపారు. భారత్ నన్ను సంతోష పెట్టకపోతే భారత్‌పై మళ్ళీ టారిఫ్‌లు విధిస్తామని బెదిరింపులకు దిగడం అమెరికా దిగజారుడుతనానికినిదర్శనమని ఎద్దేవ చేశారు. వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని వెనుజులా నుండి అమెరికా సైన్యాన్ని వెనక్కు పిలవాలని లేనిపక్షంలో అమెరికాకు తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి వెంకన్న, కే శీను, తిమ్మప్ప, మధు, గోపి, మల్లారెడ్డి, యాదవరెడ్డి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మావి సోకులు మీవా

**ఎమ్మెల్యే పై బిజెపి నేతల ఆరోపణలు**



**అల్వాల్, జనవరి 6( నినాదం) :** మల్కాజ్గిరి నియోజకవర్గం లో జరుగుతున్న ఆర్ యు బి పనులు కేవలం పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ కృషి ఫలితం వల్లనే అభివృద్ధి జరుగుతున్నాయని అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు వెల్లడించారు. సుమారు దాదాపు 1000 కోట్ల రూపాయల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో మల్కాజ్గిరి అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, కానీ శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మొత్తం నేనే చేసినట్టు ప్రగల్బాలు పలుకుతున్నారని బిజెపి నాయకులు ఎద్దేవ చేశారు. ఒక రోజైనా ఎంపీ ఈటెలరాజేందర్ తో కలిసి చర్చించినట్లు దాఖ లాలు లేవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నియోజకవర్గం కో కన్వీనర్ మల్లి కార్జున గౌడ్, సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి, పరంకుశం మాధవ్, డివిజన్ ప్రెసిడెంట్ లు కార్తీక్ గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి సీనియర్ నాయకులు దండుగుల వెంకటేష్, మురళి ,విన య్ శంకర్, గోపి ,వర్మ, రవికిరణ్ ,మహేందర్ రెడ్డి, బన్సల్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ ,సంజయ్ , మూవీ సుజాత, కరుణ శ్రీ ,పద్మిని, సుజాత, అనురాధ, అనిల్ రాజ్, రామ్ సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన సైబర్ వారియర్‌ను అభినంధించిన ఎస్పీ



**వికారాబాద్, జనవరి 6(నినాదం ):** సైబర్ నేరాల నియంత్రణలో బాధితులకు సత్వర న్యాయం అందించ డంలో విశేష ప్రతిభ కనబరి చిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్, కానిస్టేబుల్ ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఐ పి ఎస్, సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ శ్రీమతి షికా గోయల్, ఐ పి ఎస్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం, నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయం తో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఈ సందర్భం గా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# విజ్ఞాన ప్రదర్శనలో మెరిసిన శ్రీనేతాజీ విద్యాభవన్ విద్యార్థులు

**బహుమతులు అందుకున్న ముకుంద దాగా,భవాని**




**కొడంగల్, నినాదం, జనవరి 6(నినాదం) :** జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన లో శ్రీనేతాజీ విద్యా భవన్ విద్యార్థులు మొదటి బహుమతులు అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి తెలిపారు.జిల్లాలోని సుమారు 900 మంది విద్యార్థులు పాల్గొనగా కొడంగల్ పట్టణంలోని శ్రీనేతాజీ విద్యాభవన్ పాఠశాలకు 8వ తరగతి కి చెందిన భవాని cగ్రీన్ ఎనర్జీ -స్వయం నిలకడైన నగరంc అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టు కు ప్రథమ బహుమతి,ముకుంద్ దాగా అనే విద్యార్థి రూపొందించిన వేస్ట్ మేనేజ్మెంట్ -ట్రిపుల్ ట్రీట్ ప్రాజెక్టు కు ప్రథమ బహుమతి అందుకున్నట్లు కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి తెలిపారు.ప్రథమ బహుమతులు గెలుచుకున్న భవాని,ముకుంద్ దాగా విద్యార్థుల కు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి ల చేతులు మీదుగా బహుమతులు అందుకున్నారు.జిల్లా ప్రథమ బహుమతి పొందిన వీరు బుధవారం రోజు కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శన కు వెళ్ళనున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 273 డివిజన్ నిజాంపేట్ డివిజన్ వెంకట సాయి హెూమ్ లో అభివృద్ధి పనులపై కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సమావేశం అనంతరం కాలనీ వాసుల ఆహ్వానం మేరకు గణపతి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకొని, అభివృద్ధి పనులకు తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, సిద్దనోల సంజీవ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 10న మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**రంగారెడ్డి బ్యూరో, జనవరి 6 (నినాదం)** :రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) _. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆయన ఛబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట జనవరి 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మున్సిపల్ స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా తయారీలో బి.ఎల్.ఓలు, బి.ఎల్.ఎలు సమన్వయంతో పనిచేసి జాబితాను తయారు చేయాలని, వివాహాలు చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, ఇండ్లు మరిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, ఓటర్ జాబితాలో తప్పులు దొర్లకుండా క్షణ్ణంగా పరిశీలించి ఫైనల్ గా ఓటర్ జాబితాను తయారు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ ను కోరగా అందుకు అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ ఓటర్ జాబితా తయారీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఫైనల్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి మెప్మా వెంకట సత్యనారాయణ, బిఆర్ఎస్ నుండి మదుపు వేణుగోపాల్, నిట్టూ జగదీశ్వర్, బి.శ్రవణ్, సి.హెచ్.దేవదాస్, బిజెపి నుండి ఎన్.మల్లారెడ్డి, మల్లేశ్ యాదవ్, వై.నారాయణ యాదవ్, లక్ష్మపతి గౌడ్, టిడిపి నుండి జెలమోని రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో స్వచ్ఛ సర్వేక్షన్స్ స్పెషల్ డ్రైవ్



**కాప్రా జనవరి 6( నినాదం)** :నాచారం సర్కిల్ నాచారం డివిజన్ లో స్వచ్ఛ సర్వేక్షన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, జవాన్ లు జగన్, సోమేష్, ఎస్ఎఫ్ఏ లు రాజేష్, యాకస్వామి, ఇన్చార్జి ఎస్ఎఫ్ఏ భూలక్ష్మ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణదారులకూ సహకరిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారి పై జెడ్‌సికి ఫిర్యాదు



**అల్వాల్, జనవరి 6 (నినాదం):**కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండ అక్రమ నిర్మాణదారులకే సహకరిస్తున్నా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు పై చర్యలు తీసుకొని, ఆక్రమణకు గురవుతున్న బావి స్థలాన్ని కాపాడాలనిమంగళవారం స్థానిక జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ కి వినతి పత్రం అందజేసి ఫిర్యాదు చేసిన స్థానికులు సాయి సుజిత్, కార్తీక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని విమలాదేవి నగర్ లో ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న బావి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, అక్రమ మార్గంలో అనుమతులు పొంది.బావి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, అందులో బహుళ అంతస్తుల భవనం నిర్మించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, నిర్మాణాలు చేపడుతుండడంతో తాము అడ్డుకునేందుకు ఎన్ని విధాల ప్రయత్నించిన సంబంధించిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా ఆక్రమణదారులకే సహకరిస్తున్నారని జోనల్ కమిషనర్ కు ఈ సందర్భంగా ఫిర్యాదు చేసామన్నారు.. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ ఆక్రమణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నారని, అతని అండదండలతోనే సదరునిర్మాణదారులు భావిస్తాలాని యదేచ్ఛగా ఆక్రమించి నిర్మాణ పనులు ప్రారంభించారని వివరించారు. స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి బాల శ్రీనివాసరావు కోర్టు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులకే సహకరిస్తున్నారని జోనల్ కమిషనర్కు కి ఫిర్యాదు చేశాము అన్నారు. సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని జెడ్ సి హామీ ఇచ్చారుఅని తెలిపారు.

## సర్పంచ్ బాలు నాయక్ ఘన సన్మానం



**మహేశ్వరం జనవరి 6 ( నినాదం) :** రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండలం జైరాం తండా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందినటువంటి బాలునాయక్ ని శాలువాతో సన్మానించి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న,ఈ కార్యక్రమంలో మాడ్గుల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, మరియు రాజవర్ధన్ రెడ్డి, నాగిళ్ళ సర్పంచ్ సంతోష్, రాజగౌడ్, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, రూపా దేవిలాల్ నాయక్, శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అకాడమీల పేరుతో శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ సంస్థల ముందస్తు అడ్మిషన్‌పై చర్య తీసుకోవాలి

**యు ఎస్ ఎఫ్ ఐ డిమాండ్**

**ఇంటర్మీడియట్ విద్యాశాఖ**

**కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఐఏఎస్ కు వినతి పత్రం**



**కుత్బుల్లాపూర్, జనవరి 6 (నినాదం):**తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అకాడమి ల పేరుతో కొత్తగా ఏర్పాటు చేస్తూ ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణా ఆదిత్య ఐఏఎస్ కు యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు మితిమీరి పోతున్నాయన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ప్రభుత్వ నోటిఫికేషన్ రా కంటే ముందే అడ్మిషన్స్ ప్రారంభించి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి విద్యార్థి నుండి రిజిస్ట్రేషన్ల పేరుతో 10వేల నుండి 20వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్స్ చేయడం సరికాదు. దీనిపై జిల్లా అధికారులకు విన్నవించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ నోటిఫికేషన్ రాకముందే అడ్మిషన్స్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. గ్రామ స్థాయిలో పి ఆర్ ఓ లను పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కార్పొరేట్ జూనియర్ కళాశాలలో 50% అడ్మిషన్లు పూర్తి చేశారు. అకాడమీ పేరుతో ప్రభుత్వ అనుమతులు లేకుండా కూడా విద్యాసంస్థలు నడుస్తున్న స్థానిక అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా అధికారులకు విన్నవించిన కనీసం వాటిని సందర్శించిన పరిస్థితి కనబడటం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. పర్మిషన్ లేకుండా నారాయణ, శ్రీచైతన్య కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయని అన్నారు. నారాయణ,శ్రీ చైతన్య జూనియర్ కళాశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు చేపట్టాలని తక్షణమే అడ్మిషన్స్ పై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి ,నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు.. చౌక ధరలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్**






**జవహర్ నగర్, జనవరి 6 (నినాదం):** పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, అపరాలు, చౌక ధరలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. జిహెచ్ఎంసి పరిధి జవహర్ నగర్ బాలాజీ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ జవహర్ నగర్ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నిత్యావతల సరుకులు అపరాలు తదితర సరుకులను ప్రభుత్వ చౌక ధరలకు అందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా జవహర్ నగర్ లాంటి పేద ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతానికి ఎంతో లబ్ధిని చేకూరుస్తాయని తెలిపారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణం కాలనీవాసులకు అందుబాటులో రావడం ఆనందకరమని, ప్రభుత్వం పేద ప్రజల కొరకు 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని కొనియా డారు. ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలు సంక్షమ ఫలాలు ప్రతి పేదవానికి దక్కేలా కృషి చేస్తానని, తెలిపారు. స్థానిక నాయకులు ప్రజల సాధక బాధకాలు తెలుసుకొని వారికి చేతనైనంత సహాయం చేయాలని సూచించారు. అనంతరం డీలర్ రజిత గోపాల్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, రేషన్ డీలర్లు బల్లి శ్రీనివాస్, నంగునూరు అశోక్ గుప్తాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 6 (నినాదం)** :సీఎం సహాయ నిధి పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మూసాపేట్, అల్లాపూర్, ఫతేనగర్ డివిజన్ లకు చెందిన పలువురికి 2,78,000 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అనేకమంది ఆరోగ్యాన్ని కాపాడుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. అలాంటి వారికి సీఎం సహాయనిది ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కులు అందుకున్న వారిలో ఈశ్వరమ్మ అనంతరెడ్డి, సుజాత గౌడ్, మహమ్మద్ యూసఫ్ లో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, విట్టల్ రెడ్డి, వరహాల స్వామి, నరసింహ యాదవ్, తిరుపతయ్య, సోను అస్లాం, రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల గజిబిజి.. వసూళ్లలో బిజీబిజీ..

**కూకట్ పల్లి జోన్ లో స్తంబిస్తున్న ప్రజా సేవలు**

**లబో దిబోమంటున్న ప్రజలు**



**కూకట్ పల్లి, జనవరి 6 (నినాదం)** :జిహెచ్ఎంసి విస్తరణ తర్వాత అన్ని ప్రాంతాల్లో బదిలీల గజిబిజి మొదలైంది. గ్రేటర్ వ్యాప్తంగా 60 సర్కిల్స్ గా విభజన జరిగిన నేపథ్యంలో సహజంగానే బదిలీలు ఉంటాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో డిప్యూటీ కమిషనర్ల బదిలీలు జరిగాయి. దీంతో అన్ని విభాగాల్లో ఇదే పునరావృతం అవుతుందనేది సిబ్బంది ఒక అంచనాకు వచ్చారు. కూకట్ పల్లి జోన్ పరిధిలోని ఆల్వాల్, గాజులరామారం సర్కిల్స్ ఇతర జోన్లలోకి వెళ్ళాయి. ఇక్కడ కూకట్ పల్లి మూసాపేట్ లతో పాటు నూతనంగా ఏర్పాటుచేసిన మాదాపూర్, ఆల్విన్ కాలనీ సర్కిళ్లను చేర్చారు. ఆల్విన్ కాలనీ సర్కిల్ ప్రాంతమంతా గతంలో కూకట్ పల్లి సర్కిల్ లోనే ఉండగా, మాదాపూర్ సర్కిల్ నూతనంగా కలుస్తుంది. ఈ నేపథ్యంలో గత కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిల్ లలో పనిచేస్తున్న సిబ్బంది తమ స్థానచలనం తప్పనిసరి అని భావిస్తున్నారు. ఆ తర్వాత ఇక్కడ ఉంటామో, ఉండమో అనే ఆలోచనతో అవకాశం ఉన్నంతవరకు అందినంత వసూలు చేసుకోవాలని యోచించినట్లు కనిపిస్తుంది. వృత్తిపరంగా అవినీతికి అన్ని విభాగాలలో అవకాశాలు ఉన్నప్పటికీ అత్యధికంగా వెంటనే పని అయ్యేది పట్టణ ప్రణాళిక విభాగం. ఇందులో ఏసీపీ, సెక్షన్ అధికారులతో పాటు న్యాక్ ఇంజనీర్లు ఆ బాట పట్టారు. ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో అక్కడ ఉదయాన్నే వాలిపోతున్నారు. కొందరు సెక్షన్ అధికారులు వసూళ్ల పనిని తమ వద్ద మొదటి నుండి పనిచేస్తున్న ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. న్యాక్ ఇంజనీర్లు ఎలాగో ఔట్ సోర్సింగ్ సిబ్బంది కాబట్టి నేరుగానే వారు క్షేత్రస్థాయికి వెళ్తున్నారు. మధ్యాహ్నం తర్వాత కార్యాలయాలకు చేరుకొని మిగతా తమ విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం వరకు అందుబాటులో లేకపోవడం ఆ తర్వాత సర్కిళ్ల వారిగా ఫైల్స్ అప్పజెప్పే పని చేస్తున్నామని చెప్తున్నారు. దీంతో తమ పనులపై కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు ఏమాత్రం పనులు చేయడం లేదు. కొన్ని రోజుల వరకు ఇలాగే ఉంటుందని చెప్పి పంపిస్తున్నారు. ఈ పని సుమారు నెలరోజుల వరకు ఉంటుందని చెప్తూ ఎక్కడ సేవలు అక్కడ స్తంభింప చేస్తున్నారు. దీంతో ప్రజలు లబోదిబోమంటున్నారు.

## ఎస్సైని సన్మానించిన సర్పంచ్ ఉప సర్పంచ్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 6 (నినాదం) :** గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ ను మంగళవారం గోపాల్ పేట మండలం పొల్కేపాడు గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య, ఉపసర్పంచ్ జంపన్న లు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్ పేట ఎస్ఐగా జగన్మోహన్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాలతో సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తి సహకారాన్ని అందించాలని ఎస్సై జగన్మోహన్ వారిని కోరారు. గ్రామం నుండి ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వడ్డేమాన్‌వెంకటస్వామి, మల్లేష్ తదితరులు ఉన్నారు.



# 'ఖని'తీరం.. మరో మేడారం

## తుది దశకు గద్దెల పునర్నిర్మాణం

- నూతన హంగులు,పూర్తయిన ఏర్పాట్లు
- భక్తుల దర్శనానికి మెరుగైన సదుపాయాలు
- కోల్ సిటీ సమ్మక్క–సారలమ్మ జాతరకు కొత్త శోభ
- అద్భుత ఘట్టానికి అన్నీ తానైన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

*సాధారణ మనిషి మాధవతేజస్సు పెంచగలడా,దైవ రూపాన్ని సర్వసుందరంగా మార్చగలడా,మునుపెన్నడూ లేని విధంగా దేవతలకే నవనూతన శోభను తేగలడా అంటే రామగుండం ప్రాంతం అవుననే సమాధానమిస్తోంది.పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నదీ తీరంలో గల సమ్మక్క,సారలమ్మ ల గద్దెల అలంకరణతో కూడిన ఆదునీకరణ మరో మేడారాన్ని తలపిస్తోంది. అన్నీ తానై అనుచరుల భాగస్వామ్యంతో ఇంతటి ఘనతను సాధించిన స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పెద్ద ఎత్తున భక్తుల ప్రశంసలు పొందనున్నారు.*

*- గోదావరిఖని, జనవరి 5 (నినాదం):*

**పుణనిర్మాణం సర్వసుందరం**

ఈ నెల 28 నుండి 31 వరకు గోదావరిఖని నది ఒడ్డున జరగనున్న సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఏర్పాట్లు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్ సింగ్ పర్యవేక్షణలో సుమారు ₹6 కోట్ల వ్యయంతో గద్దెల పునర్నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులు చేపట్టారు. మేడారం జాతర నమూనాలోనే వరుసగా సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు, పైడిదరాజు గద్దెలను నూతనంగా నిర్మించారు. గద్దల కింద ఐదు అడుగుల లోతు వరకు మట్టి నింపి బలపరచడం ద్వారా భక్తుల రద్దీని సురక్షితంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. భక్తులు ఎలాంటి తొక్కిసలాట లేకుండా దర్శనం చేసుకునేలా గద్దెలకు రెండు వైపులా 16 అడుగుల వెడల్పుతో కొత్త గ్రిల్స్ ఏర్పాటు చేశారు.గద్దెల చుట్టూ 8 అడుగుల ఎత్తుతో ప్రహరీ గోడ నిర్మించడంతో పాటు, ఎడమ–కుడి వైపులా రెండు అత్యవసర ద్వారాలు ఏర్పాటు చేశారు.భక్తులు, పూజారులు, సిబ్బంది కోసం భారీ షెడ్, జాతర





కార్యాలయం, కంట్రోల్ రూమ్, టికెట్ కౌంటర్లను శాశ్వతంగా ఏర్పాటు చేశారు. వెల్కమ్ ఆర్చ్‌లు, అలంకరణలతో జాతర ప్రాంగణం కొత్త శోభను సంతరించుకుంది.ఈ జాతర శాశ్వత వ్యవస్థను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం కోసం రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజ్ ఠాకూర్ ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ సింగరేణి ,ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్, కార్పొరేషన్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.జాతర నిర్మాణం పనులు చూస్తున్న ముఖ్యులు జాతర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి వ్యవస్థాపక చైర్మన్ కనకయ్య సభ్యులు రాయమల్లు, సాయిలు ,వెంకటి పోషం నగేష్ లతో పాటు ఎమ్మెల్యే ద్వారా నిర్మాణ పనులు చూసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధీటి బాలరాజు ,సింగరేణి శ్రీనివాసులు ఎప్పటికీ అక్కడే ఉండుకుంటూ నిర్మాణ పనుల సమాచారాన్ని ఎమ్మెల్యేకు చేరవేస్తున్నారు. చేయవలసిన మిగతా పనులను యుద్ధ ప్రాతిపదికన చేయించుటకు అక్కడే ఉండి ఆదేశాలు జారీ చేస్తున్నారు.

**ఈనెల 15 నాటికి అన్ని ఏర్పాట్లూ పూర్తి: ఈ.వో. కాంతారెడ్డి**



గోదావరి నది ఒడ్డున జరగనున్న సమ్మక్క–సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జనవరి 15 నాటికి అన్ని నిర్మాణ పనులూ పూర్తి చేస్తాము. అలాగే భక్తుల సౌకర్యం కోసం కొత్తగా గ్రిల్స్ అమర్చడం, రెండు భారీ షెడ్లు నిర్మించడం వంటి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన ఆర్చిపై వెల్కమ్ బోర్డు, రంగురంగుల బొమ్మలు అలంకరణలు జాతర ప్రాంగణానికి కొత్త శోభను తీసుకొస్తున్నాయి.భక్తులు సునాయాసంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి.

**సదుపాయాల కల్పనలో ఎమ్మెల్యే రాజీపడటంలేదు: శ్రీనివాస్ రెడ్డి చైర్మన్**



ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో, ఈ నిర్మాణ కార్యక్రమాలు సింగరేణి,ఎన్.టి.పి. మున్సిపల్ అధికారులు సమన్వయంతో అమలు చేస్తున్నారు.భక్తుల సౌకర్యాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచి, అన్ని పనులు నాణ్యమైన విధంగా, తక్షణం పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. భక్తులు దర్శనానికి వచ్చే సమయాల్లో తగిన సౌకర్యం కోసం అదనపు ఏర్పాట్లను సైతం చేస్తున్నారు.ఈ పునర్నిర్మాణం పూర్తి అయిన తర్వాత, గద్దెలను సందర్శించే భక్తులు మరింత సౌకర్యవంతమైన, శ్రద్ధపూర్వకమైన వాతావరణంలో అమ్మవారిని దర్శనం చేసుకుంటారు.

**మరో మేడార శోభే లక్ష్యంగా రాజ్ ఠాకూర్ కృషి: సీనియర్ కాంగ్రెస్ నేత ధీటి బాలరాజు**



రామగుండం నియోజకవర్గంలో గత రెండేళ్ల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చేపడుతున్నారు.గోదావరి తీరంలో సమ్మక్క,సారలమ్మ పునర్నిర్మాణానికి రూ 6 కోట్ల తో అంగరంగ వైభవంగా జాతర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి.పునర్నిర్మాణంతో మేడారం లాగా ఉత్సాహభరితమైన జాతర వాతావరణం ఏర్పడుతోంది.

**అభివృద్ధిలో భాగంగానే అమ్మవార్ల జాతరకు హంగులు: ఉల్లంగుల రమేష్.. కాంగ్రెస్ సీనియర్ నేత**

అభివృద్ధి అంటే రామగుండం ఎమ్మెల్యే, రామగుండం ఎమ్మెల్యే అంటే అభివృద్ధి. గత పాలకులు దీన్ని మరిచారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నేటి వరకు రామగుండం నియోజకవర్గ ప్రజల కోసం అనేక అభివృద్ధి పనులు చేస్తూ అందులో భాగంగా సమ్మక్క సారలమ్మ పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేపట్టారు. పునర్నిర్మాణంతో భక్తులు మేడారం వలె ఉత్సాహభరిత వాతావరణంలో దర్శనం చేసుకునే అవకాశం లభిస్తుంది. అందు కోసం అదనపు సౌకర్యాలు,సదుపాయాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.ఎమ్మెల్యే నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనేదానికి ఇదే చక్కటి ఉదాహరణ.





## కేంద్ర మంత్రిని కలిసిన తిమ్మాపూర్ మండలం బీజేపీ శ్రేణులు

**కరీంనగర్, జనవరి 6(నినాదం)**

తిమ్మాపూర్ మండల శ్రేణులు మంగళవారం కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసినట్లు మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ, రాంహన్మాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ప్రవీణ్,కొమ్ము శేఖర్, బీజేపీ నాయకులు పిస్క క్రిష్ణకిషోర్ లు కరీంనగర్ మాజీ మేయర్ వై. సునీల్ రావు తో కలిసి మంత్రి కి వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. . అలాగే ఈ సందర్భంగా తమ ఆశ్రమం లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని శ్రీరామచంద్ర ఆశ్రమం కాలనీ, అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి అశోక్, సభ్యులు శ్రీరాములు,ఆశ్రమం మేనేజర్ మాచర్ల అంజయ్య లు మంత్రి ని కోరారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, తదితరులు కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.



## నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**వెల్గటూర్,జనవరి06(నినాదం న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో నూతన సర్పంచిగా ఎన్నికైన గొల్లపల్లి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయికి మించి ప్రాథమిక పాఠశాల గుల్లకోట విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ.. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గుల్లకోట గ్రామపంచాయతీ పక్షాన పూర్తి సహకారం అందిస్తామన్నారు.అదనపు తరగతి గదులు,మూత్రశాలలు,కాంపౌండ్ వాల్ పాఠశాల రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం గౌడ్,ఉపసర్పంచ్ అరిగెల జయమ్మ,వార్డు సభ్యులు చేనెల్ల వేణు,పాలకుర్తి తిరుపతి,మడ్డి సౌజన్య,గొల్లపెల్లి నాగలక్ష్మి ,బిసగోని అంజలి,గౌరీ చంద్రమౌళి,జైనపురం తిరుపతి,ఓరగంటి లావణ్య లను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కన్వీనర్ ఓర్పుల లావణ్య,పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎస్ రమాదేవి,వి ప్రశాంత్,ఎన్ నరేష్ కుమార్,కే కృష్ణారెడ్డి,ఎన్ శ్రీలత,ప్రాథమిక తరగతి శిక్షకురాలు శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో అంతర్గత రోడ్లను పట్టించుకోలేదు

**అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, జనవరి 6(నినాదం)**



నగరంలో గాని గ్రామాలలో గాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు, స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అదే డివిజన్ లో మరో లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ,ఎట్టెపు వేణు,బత్తిని చంద్రయ్య,బేతి సుధాకర్ రెడ్డి,గౌరయ్యగౌడ్,సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్,హనుమండ్ల వెంకట్ రెడ్డి,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలలో భద్రత- ఆరోగ్యం పెంపొందించడం లక్ష్యం

**జిల్లా వైద్యాధికారి వెంకటరమణ..**

**పోక్సో చట్టంపై అవగాహన**

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**

బాలికల్లో భద్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం ,నాయకత్వ లక్షణాలను పంపించడమే తమ లక్ష్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. హుజరాబాద్ మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి స్నేహితా కార్యక్రమం–2 లో భాగంగా బాలికలకు గుడ్ టచ్ బాడ్ టచ్ తో పాటు ఫోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించడంతోపాటు సరియైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యము గ్రహణ శక్తిని పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించుకోవడం హ్యాండ్ వాష్ టెక్నిక్స్ గురించి మరియు యుక్త వయసులో ఆడపిల్లలకు జరిగే రుతుస్రావానికి సంబంధించిన విషయాలను గురించి వివరించారు. పాఠశాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసుకొని దాని ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని బాలికల్లో వేధింపులకు గురైనట్లయితే 1098 హెల్ప్ లైన్ ను వినియోగించు కోవాలన్నారు. షీ టీములు సహాయ సహకారంతో బాలికలు తమ సమస్యలు పరిష్కరించుకునే విధంగా అవగాహన కల్పించారు. అనంతరం హుజురాబాద్ ప్రాంతీయ ఆసుపత్రిలోని ఎన్సిడి క్లినిక్ లో సందర్శించి రికార్డులను పరిశీలించడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆశాడే సమావేశంలో పాల్గొని డెలివరీలు ఎక్కువ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు, డాక్టర్ ఉమాశ్రీ ,చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా పత్తి అనిత కృష్ణారెడ్డి

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**

హుజురాబాద్ మండల సర్పంచ్ లా ఫోరం మండల అధ్యక్షురాలుగా పత్తి అనిత కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ గా ఇటీవల భారీ మెజార్టీతో గెలుపొందిన అనిత కృష్ణారెడ్డి నీ మండల సర్పంచులు ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమెను మండల పురం అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పత్తి అనిత కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలం లోని సర్పంచుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించడంతోపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుండి నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు వివిధ గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శాసనమండలిలో బల్మూరి గళం

**సిర్సపల్లి లో డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి**

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**



గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఆటంకం కల్పించడమే కాకుండా పంట పొలాలకు నష్టం కలిగించే విధంగా ఉన్న హుజరాబాద్ మండలం లోని సిర్సపల్లిలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ ను ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ శాసనమండలిలో తన గళం వినిపించారు. శాసనమండలిలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ లో వ్యర్థాలను కాల్చడం వల్ల గాలిలోకి విడుదలయ్యే కాడ్మియం ,క్రోమియం వంటి రసాయనాల వల్ల పెద్దలతో పాటు చిన్న పిల్లలు కూడా ప్రమాదంకరమైన రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సిర్సపల్లిలో తలపెట్టిన డంపింగ్ యార్డ్ ను విరమించుకోవాలని సభా వేదికగా విజ్ఞప్తి చేశారు. పచ్చని పంట పొలాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోయి కాలుష్యం పెరగడంతో పాటు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయని రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని గ్రత ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను ఎత్తివేయాలని శాసనమండలిలో ఎమ్మెల్సీ వెంకట్ కోరారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**



కొండపాక గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గ్రామానికి మానేరు నీరు తీసుకొస్తామని ఇచ్చిన తొలి హామీని గెలిచిన వెంటనే నెరవేర్చుతూ సర్పంచ్ దాట్ల వీరస్వామి తన మాటను నిలబెట్టుకున్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం మానేరు జలాలను కొండపాక గ్రామానికి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలను ప్రారంభించారు. ఈ నిర్ణయంతో గ్రామంలో తాగునీరు, సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే దిశగా కీలక అడుగు పడిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల హామీల అమలే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ నాయకత్వంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ,"ఎన్నికల సమయంలో ప్రజల కు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తాం. కొండపాక గ్రామ అభివృద్ధే మా లక్ష్యం. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తాం" అని తెలిపారు.



## ముసాయిదా ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**అభ్యంతరాలను తమ దృష్టికి తీసుకురావాలి**

**అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్, జనవరి 6(నినాదం)**

ఓటరు ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే.. రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, మునిసిపాలిటీల్లో చనిపోయిన వారి ఓట్లు తొలగించాలని కోరారు. కుటుంబ సభ్యులందరికీ ఓట్లు ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సజావుగా నిర్వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సంఖ్య పెంచాలని కోరారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే అన్ని మునిసిపాలిటీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వార్డుల వారీగా ముసాయిదా ప్రకటించామన్నారు. వినతులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే మాకు అందించాలని సూచించారు. తొలగిస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, జమ్మికుంట, హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్లు నాగరాజు, అయాస్, సమ్మయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు వై. సునీల్ రావు, నాంపల్లి శ్రీనివాస్(బిజెపి), చల్లా హరిశంకర్, సత్తినేని శ్రీనివాస్(బిఆర్ఎస్) మడుపు మోహన్ (కాంగ్రెస్), పైడిపల్లిరాజు (సిపిఐ), మిల్కూరి వాసుదేవ రెడ్డి ( సిపిఐఎం) తేజదీప్ రెడ్డి (ఏఐఎఫ్ ఎఫ్ బి)తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన మారని పేదల తలరాతలు

**పెద్దమ్మల కులస్తులను ఇబ్బందులు పెట్టొద్దు.. బిజెపి ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి**

**జమ్మికుంట, జనవరి 6 (నినాదం)**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రామన్నపల్లెలో గత మూప్పె సంవత్సరాలుగా పెద్దమ్మల కులస్థులు బిక్షాటన చేసుకుంటూ కరెంట్ సబ్ స్టేషన్ పక్కన గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, మూలుగుతున్న నక్క పై తాటిపండు పడ్డట్టు, సబ్ స్టేషన్ అధికారులు గుడిసెలు ఖాళీ చేయాలని రోజు వేధిస్తున్నారని బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు దృష్టికి తీసుకురాగా గుడిసెల్లో నివసించే నిరుపేదలతో కలిసి సబ్ స్టేషన్ ముట్టడి నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్ లు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా వీరి బతుకులు మారడం లేదని, వానాకాలంలో తడుస్తూ, ఎండలకు ఎండుతూ, చలికి వణుకుతూ, దోమలు కుట్టి వివిధ రోగాల బారినపడుతున్న నాయకులకు కనపడటం లేదని ప్రశ్నించారు, అయిన ఇలాంటి పేదల పైన గత కెసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ పేరుతో నిరుపేదలను మోసం చేసిందని, కట్టిన ఇళ్ళను కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అడ్డగోలుగా హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలుగా మోసం చేస్తుందని, ఇప్పటికైనా ఇలాంటి నిరుపేదలకు ధర్మారం లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, కేవలం ఓట్లు రాగానే నిరుపేదలకు ఆశ చూపి ఓట్లు వేసుకోవాలని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల కిందట డబుల్ బెడ్ రూమ్ అర్హుల జాబితా ప్రకటన చేసి, ఇప్పుడు కుల ధృవీకరణ పత్రాలు కావాలని కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు, మున్సిపల్ ఎన్నికలు రాకముందే నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేయాలని, లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో నిరుపేదలను ఇళ్ళలో ఉంచుతామని హెచ్చరించారు.

## వికాస్ ఉన్నత పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ




**కరీంనగర్, జనవరి 6(నినాదం)**

కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండల్, ఆసిఫ్ నగర్(బావు పేట్) వికాస్ హై స్కూల్ఇంగ్లీష్ మీడియం నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్ , శ్రీమతి రాచమల్ల శారద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులు ఈ సంవత్సరంలో మీ యొక్క లక్ష్యసాధనను, చక్కని క్రమశిక్షణతో చదువుకొని దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ,ఉపాధ్యాయిని బృందం పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

# ఆశావహుల్లో రిజర్వేషన్ల గుబులు..!

## నెలచివరిలో నోటిఫికేషన్..?

### జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి

### పార్టీ గుర్తుల మీద జరగనున్న ఎన్నికలు

### ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు

**కోదాడ,నినాదం:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల వేడి రాజుకుంటుంది. ప్రధానంగా గతేడాది నుంచి పురపాలక సంఘాలకు స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్న విషయం తెల్సిందే. ఈనేపథ్యంలో ఇటీవలే మున్సిపల్ ఎన్నికలకు అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా సవరణ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూల్ ను రాష్ట్ర ఎన్నికలసంఘం అధికారికంగా విడుదల చేసింది. దీంతో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలపరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. కాగా ఈసారి రిజర్వేషన్లు ఎలా ఉంటాయో అనే గుబులు ఆశావహులలో నెలకొంది. ప్రధానంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం 5, 6 తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, మున్సిపల్ స్థాయిలో సమావేశాలు నిర్వహించారు. జనవరి 10న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. దీంతో ఎన్నికల నిర్వహణపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఈనెల చివర్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈనేపథ్యంలో చూస్తే ఈసారి జరిగే ఎన్నికల్లో పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా లేక రిజర్వేషన్లను కొత్తగా మారుస్తారా అన్నదానిపై పెద్దఎత్తున చర్చ నడుస్తోంది.మరి ఈసారి మున్సిపల్ ఎన్నికలవేళ రిజర్వేషన్లపై ఆశావహుల్లో సందిగ్ధత నెలకొంది. ప్రధానంగా చైర్మెన్లు, వార్డులరిజర్వేషన్లపై పురపాలక సంఘాలలో ఆశావహులు, పోటీదారులలో ఉత్కంఠ నెలకొంది.

**ముసాయిదా షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్లు..**




కాగా ముసాయిదా షెడ్యూలు ప్రకారం తొలుత చైర్మెన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలు జరపాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మొదటగా చైర్మెన్ల రిజర్వేషన్లను ప్రకటించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియను చేపడతారు. ఈ క్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 18 మున్సిపాలిటీలలో 2011 జనాభా లెక్కల ప్రకారం పరిశీలిస్తే...18 మున్సిపాలిటీలో అత్యధికంగా సూర్యాపేట మున్సిపాలిటీలో 20393 మంది ఎస్టీ జనాభా ఉండడం గమనార్హం. ఇక మిర్యాలగూడలో 6069, కోదాడలో 4185, దేవరకొండలో 3720,నల్లగొండలో 2812 వున్నారు. అదేవిధంగాఎస్సీ జనాభా చూస్తే నల్లగొండలో 31821మంది ఉండగా మిర్యాలగూడలో 15637, కోదాడలో 10556, సూర్యాపేటలో 10471 మంది ఉన్నారు. జిల్లాలోని ఐదు 5 మున్సిపాలిటీలలో ముసాయిదా షెడ్యూలు ప్రకారం రిజర్వేషన్లను నిర్ణయించనున్నారు. ప్రధానంగా ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలోని మున్సిపాలిటీలలో సూర్యాపేట జనరల్, హుజూర్ నగర్ జనరల్ మహిళ, కోదాడ జనరల్ మహిళ, నేరేడుచర్ల ఎస్సీ జనరల్, తిరుమలగిరి ఎస్సీ మహిళాస్థానాలకు కేటాయించారు. ఈసారి రిజర్వేషన్లు తారుమారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా కోదాడ పురపాలక సంఘానికి చైర్మెన్ పదవికి అధికార పార్టీలో పోటీ అధికంగా ఉంది. కాగా రిజర్వేషన్ల భాగంగా చైర్మెన్ ఏ కేటగిరిలోకి వస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. కోదాడ మున్సిపాలిటీ బీసీ అవుతదా లేక జనరల్ లేదా ఎస్సీ, ఎస్టీ అవుతుందా అనే టెన్షన్ అధికార పార్టీతో పాటు ప్రతిపక్షంలో కూడా నెలకొంది. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్లు తమ తమ ఏర్పాట్లలలో నిమగ్నమయ్యారు. ఏదిఏమైనప్పటికి రాష్ట్ర ఎన్నికలసంఘం ఓటర్ల జాబితా సవరణ, ప్రచురణకు సంబంధించిన షెడ్యూలు విడుదలతో పుర పోరు సమరానికి తెర లేచింది.

**ఎన్నికలు పార్టీ గుర్తులతో..**

పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి. పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఈ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.అధికార కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మెజార్టీ బల్దియాల్లో జెండా ఎగుర వేసేందుకు ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షులపైనే ఈ బాధ్యతలు మోపాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పార్టీ బాధ్యులను సమన్వయం చేసుకొని పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవసరమైన కసరత్తు చేపట్టాలని రెండు రోజుల కిందట పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డీసీసీలకు ఆదేశాలు జారీచేశారు. ఈ ఎన్నికల ఫలితాలను డీసీసీల పనితీరుకు ప్రామాణికంగా తీసుకుంటామని వెల్లడించినట్లు తెలుస్తోంది.

**రాజకీయ పార్టీలు ప్రయత్నాలు షురూ...**

కోదాడ పట్టణంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తమ పార్టీలకు చెందిన అనుచరులను పోటీలో నిలబెట్టే గెలిపించాలని పలువురు పార్టీ పెద్దలు భావిస్తున్నారు. వారి ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థులు గెలిపించుకునేలా రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. అధికార పార్టీ కాంగ్రెస్కు చెందిన నేతలు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని పట్టణ కేంద్రంలో తమ ఆదిపత్యాన్ని చాటుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ సైతం మున్సిపల్ లో తమ జెండాను ఎగరవేసేందుకు తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్నందుకు కసరత్తు మొదలుపెట్టాయి.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### డీఈఓ భిక్షపతి



**మిర్యాలగూడ జనవరి6 (నినాదం):** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని జిల్లా విద్యాధికారి బిక్షపతి అన్నారు. మంగళవారం ప్రాథమికోన్నత పాఠశాల ఈదులగూడెంను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా ర్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలని పాఠశాలను బలోపేతం చేయాలని, సమయ పాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇస్తూ, విద్యార్థులచే సంభాషించి పాఠశాలలో సెల్ఫ్ డిఫేన్స్, మధ్యాహ్న భోజన వివరాలు, మౌలిక వసతులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ నీ మందలిస్తూ పాఠశాల ఆవరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండల విద్యాధికారి ఆర్. మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, దుస్తుల పంపిణీ

### సర్పంచ్ జాటోత్ రవి పిలుపు



**నల్లబెల్లి, జనవరి 6 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో,బజ్జుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని చిన్నారులకు దుస్తులు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాటోత్ రవి, మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారి అంగన్వాడీ సేవలకు దూరంగా ఉండకూడదని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హేమలత, ఉపసర్పంచ్ తేజవత్ గణేష్, వార్డు సభ్యులు తేజవత్ వెంకట్రాం, జాటోత్ లాలు, బాలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పిల్లల సమగ్ర అభివృద్ధికి తొలిమెట్టు అక్షరాభ్యాసం



**నూతనకల్, జనవరి 6 (నినాదం):** చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలే పునాదులని మంగళవారం మండల కేంద్రంలోని చిన్న పిల్లలకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం ప్రారంభించారు.సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్..ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని 5ఏళ్ల లోపు చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి పిల్లల ఉజ్వలమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని, పిల్లలకు మంచి ఆహారం,దుస్తులు ఆట వస్తువులు కల్పిస్తుందని ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వ్యాసరచన పోటీలు



**నల్లబెల్లి, జనవరి 6(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఆవుల సునీత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6న మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్నమి యాకోబు రెడ్డి , మాట్లాడుతూ, విద్య మార్గం ఎంత కష్టసాధ్యంగా ఉన్నా దాని ఫలితం ఎంతో మధురంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.వ్యాసరచన పోటీల్లో ఎం. స్మితిక (9వ తరగతి) ప్రథమ బహుమతి, హర్షిత (9వ తరగతి) ద్వితీయ బహుమతి సాధించారు. విజేతలకు శాలువాలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం, డీలర్స్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచే జిల్లా వ్యాప్తంగా నోహెల్మెట్, నోపెట్రోల్ నిబంధన

### ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి జనవరి 6( నినాదం):** జిల్లావ్యాప్తంగా 'నో హెల్మెట్ ఉ నో పెట్రో ల్ ' నిబంధనను అమలు చేయను న్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హె ల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పె ట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్ట మైన సూచనలు ఇవ్వడం జరి గిందని, అలాగే ద్విచక్ర వాహనదారు లకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగా హన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్ర మాలు కూడా నిర్వహిం చామని ఆ యన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదా లలో ద్విచక్ర వాహన దారులే అధి కంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవ డం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను త గ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడ డం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టంచేశారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్య త్తును దృష్టిలో ఉంచుకుని తప్పని సరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వా హనం నడపాలని జిల్లా పోలీస్ శా ఖ విజ్ఞప్తి చేసింది. ప్రజల స హకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవు తుశీదని, అందరూ చ ట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.

## ప్రయోగశాల పరికరాల బహుకరణ



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 6( నినాదం):** నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంగళవారం ప్రయోగశాల పరికరాలను ఆర్గనైజేషన్ సీఈవో మయూర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష రూపాయల విలువ గల వృక్ష, జంతు, భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన పరికరాలను నీట్ ,జేఈఈ మెయిన్స్ మెటీరియల్స్ ను అందజేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎండి రామ్, శ్రీనివాస్, ప్రతినిధి కళ్యాణ్, రాజు, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

### కలెక్టర్ బడుగు చంద్రశేఖర్



**మిర్యాలగూడ జనవరి 6( నినాదం):** యూరియా యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అవంతి గోదాం (వారేహౌజ్), శ్రీనివాస్ నగర్ ఎన్ డి సి ఎం ఎస్ గోదాంలో ఉన్న ధాన్య/ఎరువుల నిల్వల వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంలో ఎదుర్కొంటున్న సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారి వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, ఐఏఎస్, మిర్యాలగూడ ఎమ్మార్వో , మిర్యాలగూడ ఏడీఏ ఇన్‌చార్జ్ ధీరావత్ సైదా నాయక్ , మార్క్‌ఫెడ్ అధికారులు, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ , ఏఈఓ షఫీ పలువురు రైతులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ చర్యలు

### విత్తనాలు, ఎరువుల అందుబాటుపై తనిఖీలుచేయాలి

### కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రబీ సీజన్‌లో వివిధ పంటలు సాగుచేసే రైతులకు విత్తనాలు, ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండాపకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. మంగళవారం రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబాటును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రద్దీ నియంత్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు. వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంపై ఆసక్తి చూపాలి





### చింతలగడ్డ తండ గ్రామపంచాయతీలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**డోర్నకల్/మరిపెడ, జనవరి 06(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చింతలగడ్డ తండా గ్రామపంచాయతీలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను సేవాలాల్ సేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.క్రికెట్ టోర్నమెంటును మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి ప్రారంభించారు.క్రికెట్ క్రీడా పై ఆసక్తి కలిగిన వారు 1000/- రూపాయల ఎంట్రీ ఫీజు తో మేనేజ్మెంట్ వారికి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసి పేరును నమోదు చేసుకోవాలన్నారు. ప్రథమ బహుమతి 20016/- మరియు సీల్డ్ ను గ్రామ సర్పంచ్ అంగోత్ రజిత రవీందర్ అందజేస్తారు.ద్వితీయ బహుమతి 10016/- రూపాయలు మరియు ఫీల్డ్ ను గ్రామ ఉపసర్పంచ్ బానోత్ స్వరూప మల్చూర్ క్రీడా రంగానికి ప్రోత్సహించడానికి ముందుకు వచ్చారు. ఫైనల్ మ్యాచ్ లో ఆడే బెస్ట్ బ్యాట్మెన్ కు 1000/- రూపాయల నగదు,బెస్ట్ బౌలర్ కు 500/- రూపాయల నగదును అందజేస్తారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఫోన్లలోనే ఎక్కువ సమయాన్ని గడుపుతూ కాలాన్ని వృధా చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా, ఇన్స్టాగ్రామ్,రీల్స్ మాయలో పడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారన్నారు. క్రీడలపై మక్కువ చూపిస్తే ఆరోగ్యంగా ఉండడంతో పాటుగా శరీరాన్ని మంచి దృఢంగా తయారు చేసుకోవచ్చన్నారు. క్రీడలో బాగా రాణించడం వలన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని, క్రీడారంగంతో ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు.నేటి యువత చెడు మార్గంలో పడకుండా క్రీడల వైపు మనసు మళ్లిస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అన్నారు.క్రికెట్ క్రీడారంగంపై యువతకు ఎంతో మక్కువ అని అన్నారు.


**నియమ నిబంధనలు:**

ఒక టీంలో ఆడిన క్రీడాకారుడు మరో టీంలో ఆడడానికి అవకాశం లేదు.క్రీడాకారులు ఎవరు కిట్టు వారే తెచ్చుకోవాలి. టెన్నిస్ బాల్‌తో మాత్రమే ఆడించబడును, సమయానికి రాని టీం ను తొలగించబడును అని మేనేజ్మెంట్ వారు తెలిపారు.ఎంపైర్ దే తుది నిర్ణయం ఉంటుందన్నారు. మేనేజ్మెంట్ వారు అంగోత్ అశోక్ 7989194899, అంగోత్ చిన్న 9391055639, బానోత్ రాజేందర్ 9701171907,అంగోత్ లక్ష్మణ్ 9177992842,అంగోత్ నాగేష్ 9381382907 నెంబర్లను సంప్రదించి క్రికెట్ టీంల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

## ముగిసిన జాబ్ మేళా

### వివిధ కళాశాల నుండి 220 మంది విద్యార్థుల హాజరు

### 85 మంది విద్యార్థుల ఎంపిక



**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 6 (నినాదం):** అపాయింట్మెంట్ ఆర్డర్స్‌ను అందజేసిన కళాశాల ప్రిన్సిపాల్ వి .వెంకటేశులు, హెచ్ఆర్ సమీర్ సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, ఎల్ ఏం ఎస్ కంపెని సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా కు 220 హాజరు కాగా 85 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఫైన్ డాక్టర్ వి .వెంకటేషులు, ఎల్ ఏం ఎస్ హెచ్. ఆర్ సమీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటర్వ్యూ ప్రతిపాదికన ప్రతి విద్యార్థిని ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేసామని తెలిపారు.. విద్యార్థులు ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సమయాన్ని వినియోగించుకుంటూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవాలనిసూచించారు. నాలుగు రోజులపాటు విద్యార్థులకు శిక్షణ. ఉంటుందని అన్నారు. అనంతరం ఎంపిక కాబడిన విద్యార్థులకు అపాయింట్మెంట్ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, ప్లేస్మెంట్ ఆఫీసర్ అశోక్ కుమార్ ,కంప్యూటర్ అధ్యాపకులు శరత్ బాబు , నళిని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భరోసా టీం అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పలు అంశాలపై భరోసా టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు గుడ్ టచ్ ఉ బ్యాడ్ టచ్, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం, పోక్సో చట్టం అంశాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, విద్యార్థినుల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎవరు అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తించినా ధైర్యంగా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అవసరమైతే కౌన్సిలింగ్‌తో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు. అలాగే, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో భరోసా టీం సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా రాణా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి, జనవరి 6(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి , సేవలను కొనియాడారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షంచారు.కార్యక్రమంలో రంగాపురం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు, రుద్రగూడెం ఉపసర్పంచ్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్, సింగిరెడ్డి యాదగిరి, మండల కార్యదర్శి ఓదెల అశోక్, కోశాధికారి మురికి మనోహర్ పాల్గొన్నారు.జిల్లా నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లే పర్వతాలు, నాగిరెడ్డి రాజిరెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు తిమ్మాపురం శివ తో పాటు మండలనాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరై రాణా ప్రతాప్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని నాయకులు తెలిపారు.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 06.(నినాదం):**
జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత, ఉపాధ్యాయులపైనే ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకాంక్షించారు. మంగళవారం సాయంత్రం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) 2026 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను ఆ సంఘ నాయకులచే కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యార్థులకు అన్ని వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని, అదేవిధంగా ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రాథమిక స్థాయి నుండే పిల్లలలో ఆంగ్ల మాధ్యమ విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పుతోందని , దానిద్వారా పిల్లలను నైపుణ్యం కలిగిన విద్యను పెంపొందించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న, రవి కిరణ్, తాళ్ల చిన్నయ్య, ఉమేష్ రావు, నర్సయ్య, దత్తు, సత్తయ్య, వినోద్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

### శారీరక, మానసికోల్లాసానికి

# క్రీడలు ఎంతగానో దోహదం

### జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస రావు



**గోదావరిఖని, జనవరి 06 (నినాదం):**
శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా అదనపు న్యాయమూర్తి శ్రీనివాస రావు అన్నారు. ఇటీవల మరణించిన స్వర్గీయ గోషిక ప్రకాష్ న్యాయవాది స్మారకార్థం, జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్య అతిధిగా హాజరై ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్ సచిన్ రెడ్డి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ దుర్వ వెంకటేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వృత్తిపరంగా న్యాయవాదులు నిరంతరం పని ఒత్తిడిలో ఉంటారని, ఈ తరహా క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఉల్లాసం కలిగి ఒత్తిడిని దూరం చేయడానికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, జనరల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, కోశాధికారి ఉమర్, గ్రంథాలయ కార్యదర్శి పెర్క మనోహర్, కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, శోభారాణి, శ్రీధర్, గాదె శ్రీలత, సభ, తబస్సుమ్, సీనియర్ న్యాయవాది చందాల శైలజ, గవర్నమెంట్ ప్లీడరు శాంతన్ కుమార్, గొర్రె రమేష్, గుర్రాల రాజేందర్, ఇరుగురాళ్ల మహేందర్, ఇరుగురాళ్ల సంతోష్ లతో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## రామాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం

### పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



**గోదావరిఖని, జనవరి 06,(నినాదం):**
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోదరుడు కీర్తిశేషులు శైలేందర్ ఠాకూర్ స్మారకార్థం అయ్యప్ప స్వాములకు అన్నదానం (బిక్ష) చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని అయ్యప్ప స్వాములకు స్వయంగా బిక్ష వడ్డించి స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక భక్తులు, అయ్యప్ప దీక్షాపరులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో 'శ్రీవాణి' విద్యార్థుల ప్రతిభ

### అభినంధించిన స్కూల్ యాజమాన్యం




**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 06(నినాదం):**
రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో శ్రీవాణి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సాధించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాంపూర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గోజు ఆర్వెయు కరాటే దూ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్–2026లో కార్పొరేషన్ పరిధి యైటింక్లయిన్ కాలనీలోని శ్రీవాణి స్కూల్ విద్యార్థులు మూడవ తరగతి వి. ఘనా సాంకేత్, ఎస్.శ్రేయాష్, జే.పవన్, నాలుగవ తరగతి కె. దీక్షతా, ఐదవ తరగతి టి. అశ్విత్ లు పాల్గొని నైపుణ్యంతో తమ ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు, ప్రశంసపత్రాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కరెస్పాండంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, కరాటే మాస్టర్ నాగరాజు, ఇంచార్జ్ అశోక్ లు విద్యార్థులను అభినందించారు.

## పత్తిపాకలో పారిశుధ్యపనులు ప్రారంభం

**ధర్మారం జనవరి 6 (నినాదం)**



మండలంలోని పత్తిపాక గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ వార్డు లో ఈ రోజు ఉదయం పారిశుధ్య పనులను గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో చేపట్టారు. మురుగు నీరు ప్రవహించేలా పూడిక తీయడం, పిచ్చి మొక్కలను చదునుచేయటం, పరిసరాలను, రోడ్లను శుభ్రపరచటం వంటి పనులను గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులు చసారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రేశవేణి మహేష్, గ్రామ పంచాయితీ సెక్రటరీ కిరణ్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు గ్రామ పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కోట్ల విలువచేసే భూమిని

# కొల్లగొట్టిన మాజీ సర్పంచ్

### న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు




**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 06 (నినాదం)**
తన మానసిక పరిస్థితిని ఆసరాగా తీసుకొని రూ.కోట్లు విలువ చేసే భూమిని డబ్బులు చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తుల నుండి భూమిని ఇప్పించి తమకు న్యాయం చేయాలని బాధితులు మీడియా ముందు గోడు వెళ్ళబోసుకున్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమానుపూర్ మండలం సబ్బితం గ్రామానికి చెందిన రాజు శంకరయ్య అతని కుమారుడు సతీష్ మాట్లాడుతూ,తమకు పేరపల్లి శివారులో 4ఎకరాల 28గుంటల వ్యవసాయభూమి ఉన్నదని,2023 లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయిన తనను మభ్యపెట్టి, మద్యానికి బానిసను చేసి, బెదిరించి,భౌతిక దాడులు చేసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ అడప వెంకటేషం తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. రూ.2కోట్లు విలువచేసే భూమిని అధికారులతో కుమ్మక్కై బ్లాక్ లిస్టు నుండి తొలగించి మరీ ఆక్రమించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.చుంచు సదయ్య అనే వ్యక్తి మధ్యవర్థిత్వం చేశాడని పేర్కొన్నారు. తనను మూడు నెలలపాటు వేంకటేశం ఇంట్లోనే నిర్బంధించి, పిచ్చి ఆసుపత్రిలో చికిత్స చేయిస్తూ మంచివాడిలా నటించి తనతో సంతకాలు చేయించుకున్నాడని కన్నీటి పర్యాంతమయ్యారు. ప్రస్తుతం తమ కుటుంబం రోడ్డున పడిందని, రాజకీయ పలుగుబడితో తమను బెదిరింపులకు గురిచేస్తున్నాడని భయాందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ భూమిని తమకు ఇప్పించాలని వేడుకున్నారు.

# గాయత్రి కళాశాలలో ఎన్ఎస్ఎస్ శిబిరం

### యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్




**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 06 (నినాదం):**
గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల రెండవ రోజు ఎన్ఎస్ఎస్ శిబిరం లో భాగంగా శాతవాహన యూనివర్సిటీ, (కరీంనగర్) ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు పర్సనాలిటీ డెవలప్మెంట్ తో పాటు క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలనీ అపుడే మన వేషధారణ, మాట్లాడే విధానం మారుతాయని, పెద్దలపట్ల వినయ విధేయత కలిగి ఉండాలని మనలో ఉన్న చెడును అంతమొందించి మంచి వైపు పయనిస్తూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే మనల్ని అందరూ గౌరవిస్తారని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ జెండాని ఆవిష్కరించి ర్యాలీ ప్రారంభించారు.దీనిలో భాగంగా మధ్యపానం,గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు యువత ఏ విధంగా బానిసలు అవుతున్నారో తెలియజేస్తూ మత్తు పదార్థాలను విడనాడాలని నినాదాలు చేస్తూ రంగపూర్ గ్రామంలో పర్యటించారు. అనంతరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ.శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంఎసమద్.అధ్యాపకురాలు ఎన్.ఆమని పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి - సన్నాహక సమావేశంలో క్యాడర్ కి దిశానిర్దేశం



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 06,(నినాదం):**
రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్ పై కాషాయం జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బీఎంఎస్ యూనియన్ ఆఫీసులో కార్పొరేషన్ లోని యైటింక్లయిన్ కాలనీ పరిధిలోని 7 డివిజన్లకు చెందిన నాయకులతో ఏర్పాటు చేసిన ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు..రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని, సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలని ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు ప్రణాళికతో పనిచేయాలన్నారు.సమష్టిగా సమన్వయంతో పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తామన్నారు. యైటింక్లయిన్ కాలనీ మండల శాఖ అధ్యక్షులు ఆకుల శశి కుమార్ పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, ఆకుల కుమార్ గౌడ్, మారేపెల్లి శ్రీనివాస్, ఎస్ కె పాషా, ఐలవేని అనిల్ కుమార్, పోట్ల వెంకటి, బద్రి దేవేందర్, లింగం నాయక్, కందుల నరహరి, అంకం కుమార్, మంద సాయి ప్రణీత్, రామంచ శ్రవణ్ ,విక్కీ, ముత్యాల బాలయ్య, దావ రాజిరెడ్డి, పోట్ల శశాంక్, కండే సాగర్, చొప్పరి లక్ష్మణ్, దూడపాక కుమార్, మీనుగు మనోహర, గండి వసంత లక్ష్మి , పూసల రాజయ్య, సారంగ పాణి, వేణు గోపాల్ రావు, అఖిల్ గౌడ్, చెట్టిపాలెం నాగేందర్, జిమ్ నరేష్, కోటి, రామంచ సాగర్, రమేష్ గౌడ్, కాశితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండగ

**- వైభవంగా ఆల్ ఫోర్స్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు**
**- ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్, జనవరి 06 (నినాదం):**
సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక సంక్రాంతి పం డగ అని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేంద ర్ రెడ్డి స్పష్టం చేశారు. ముందస్తు సంక్రాంతి వేడుక ల్లో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కు టుంబ ఐక్యతకు చిహ్నంగా మూడు రోజుల పా టు జరుపుకునే సంక్రాంతి పండుగకు ప్రత్యేక విశి ష్టత ఉందన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇండ్లలో సంతోషం వెల్లివిరియాల అని ఆ కాంక్షించారు. కనుమరుగవుతున్న పండుగలను పాఠశాల స్థాయిలోనే విద్యా ర్థులకు ప్రతి పండగ ల యొక్క విశిష్టతను తెలియజేస్తూ పూర్వవైభ వాన్ని తెస్తున్నామన్నారు.విద్యార్థులు ప్రదర్శించి న గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, తుపాకి రాముని మాటలతో పాటు, ముగ్గులు, గొ బ్బెమ్మలు, భోగిమంటలు, గాలిపటాలు, పిండి వం టలు, పల్లెటూరి వాతావరణం ఎంతో ఆకర్షణగా నిలిచింది. భోగిమంటల చుట్టూ విద్యార్థులు ప్రద ర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కుల మతా లకు అతీతంగా జరుపుకునే సంక్రాంతి సంబరాలను అద్భుతంగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రి న్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# అంగరంగ వైభవంగా "అంగారక చతుర్థి" వేడుకలు

### గణనాథునికి ఘనంగా పూజలు



**మంథని టౌన్ జనవరి 06 (నినాదం):**
మంథని పట్టణంలోని శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో మంగళవారం అంగారక చతుర్థి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి చంద్రోదయం సమయం వరకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయాన్ని శోభాయ మానంగాఅలంకరించారు. శ్రీ గణనాథుని పూజిస్తే అంతా శుభం జరుగు తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.కొత్తగా చతుర్థి దీక్ష తీసుకునేవారు అంగారక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఎంతో శ్రేయ ష్కారం.ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధిక మించడానికి సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణా లు చేసి మోదకులు ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్నిసంకటాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.మంథని పట్టణంలోని శ్రీ గణపతి దేవాలయంలో సిద్ధి, బుద్ధి సమేతంగా కొలువుతీరి ఉండడం ఎంత విశిష్టత కలిగినది. గణపతికి ఇష్టమైన వారం మంగళ వారం అలాగే నవగ్రహా ల్లోని కుజ గ్రహ దోషం పోవాలన్న మంగళవారం వచ్చే అంగారక చతుర్థి రోజున "ఓం గం గం గణపతియై నమః " అని స్మరిస్తూ విఘ్నేశ్వరున్ని దర్శించుకుంటే అన్ని సంకటాలు తొలగిపోతా యని ఈ రోజున రాత్రి 9.02 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారికి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయష్కారం. దేవతలలో మొట్టమొదట పూజించ బడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతా శుభం జరుగు తుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక ( దూర్వాలు ) సమర్పించడం అలాగే 21 ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తారు.ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకో వచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.



### రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో

## జె.కె.ఏ. షోటోఖాన్ కరాటే విద్యార్థుల ప్రతిభ

**మంథని టౌన్ జనవరి 06 (నినాదం):**
కరీంనగర్ లో సోమవారం జరిగిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో మంథని జె.కె.ఏ షోటోఖాన్ కరాటే విద్యార్థులు అత్యంత ప్రతిపని కనబరిచారు.మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇనిస్ట్రక్టర్ కోండ్ర నాగరాజు ఆధ్వర్యంలో 15 మంది విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభను కనబరచి గోల్డ్ ,సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించారు. బ్లాక్ బెల్ట్ కుమితే డుల్గచ్ దేవాన్ష్, పొట్ల శ్రావణ్ కుమార్ గోల్డ్ మెడల్స్, ఆల్ కలర్ బెల్ట్ కుమితే, కటా విభాగంలో సిద్ద శాన్విత (కుమితే) గోల్డ్ ,కుషాలి (కటా) గోల్డ్, నల్ల సాహితి కటా గోల్డ్, కుమితే సిల్వర్, వినయ్ కటా సిల్వర్, కుమితే బ్రాంజ్, వేదాన్ష్ కటా సిల్వర్, కుమితే బ్రాంజ్, క్రితిక సిల్వర్, కుంట్ల సాయి ప్రణవి,సమన్విత కుమితే బ్రాంజ్, మోక్ష కటా బ్రాంజ్, నురాజ్ కటా బ్రాంజ్, సిద్ద జైన కటా బ్రాంజ్ మెడల్స్ సాధించారు. గెలుపొందిన విద్యార్థులను జె. కె. ఏ సౌత్ జోన్ ఇంచార్జ్ రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు నూకల బానయ్య , తెలంగాణ పేటా ఉపాధ్యక్షులు కొమురోజు శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

## సంఘ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

### రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 06,(నినాదం):**
పెరిక సంఘం బలోపేతానికి, సంక్షేమానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. మంగళవారం యైటింక్లయిన్ కాలనీ పురాగిరి క్షత్రియ పెరిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై సంఘ బాధ్యులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. పెరిక కులాబాంధవులు ఐఖ్యంగా ఉంటూ సంఘ బలోపేతానికి, పురోగభివృద్ధికి పాటుపడాలని అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పెరిక కులస్థులు పోటీ చేసి గెలుపుందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యైటింక్లయిన్ కాలనీ అధ్యక్షులు మంద సాయి ప్రణీత్, కోశాధికారి దుండే ప్రశాంత్, రాష్ట్ర నాయకులు లాగిశెట్టి చంద్రమౌళి, బత్తుల రమేష్, కందుల నరహరి, దుండే వెంకటేష్, మంద భూమయ్య, మోటపలుకుల మహేందర్, కర్రే రాజేషం, దొమ్మటి మల్లయ్య, వెంకటరమణ, రాము, గోపతి కుమార్, కానిగంటి రాజేషం, రావుల సతీష్ పాల్గొన్నారు.

## అయ్యప్ప దీవెనలు అందరిపై ఉండాలి

### : మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనవరి 6 (నినాదం):**
రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 31వసారి అయ్యప్ప మాలధారణ చేసి 41 రోజుల దీక్ష పూర్తి చేశారు. గోదావరిఖని శ్రీ కోదండరామాలయంలో గురుస్వామి సాన్నిధ్యంలో ఇరుముడి కట్టుకుని కుమారుడు మణిదీప్‌తో కలిసి శబరిమలై యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ప్రజలు సుభిక్షంగా ఉండాలని, తెలంగాణకు మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేలా అయ్యప్ప స్వామి దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్ పెంట రాజేష్ నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణవేణి బాదే అంజలి గాధం విజయ బోడ్డుపల్లి శ్రీనివాస్ పిల్లి రమేష్ మేతుకు దేవరాజ్ కరవేది శ్రీనివాస్ రెడ్డి ముద్దసాని సంద్యారెడ్డి బుర్రి వెంకటేష్ నీరటి శ్రీనివాస్ నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ ఆర్షనపల్లి శ్రీనివాస్ జిట్టవేన ప్రశాంత్ కొడి రామక్రిష్ణా గుంపుల లక్ష్మి కనకలక్మి గుర్రం పద్మ , కిరణ్ జీ, చింటూ,ఇరుగురాళ్ల శ్రావణ్ ఆవునూరి వెంకటేష్ కనకరాజ్ డాక్టర్ బుషేంద్రం తదితరులు పాల్గొన్నారు.

### నిరుద్యోగ యువతీ యువకులకు

# వివిధ రంగాలలో ఉచిత శిక్షణ


### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 06 (నినాదం)**
నిరుద్యోగ యువతీ,యువకులకు వివిధ రంగాలలో ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ గిరిజన యువతి, యువకులు ఐటిఈఎస్, లాజిస్టిక్స్,టెలికాం సెక్టార్,వ్యవసాయ సెక్టార్, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ హెల్త్ కేర్ రిటైల్ టూరిజం,హాస్పిటాలిటీ, బ్యూటీ, వెల్నెస్, ఫ్యాషన్ మొదలగు వివిధ రంగాలలో ట్రైకార్ సంస్థ హైదరాబాద్ శిక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను

# పకడ్బందీగా నిర్వహించాలి

### తాహసిల్దార్ ఎండి. బషీరుద్దీన్



**సుల్తానాబాద్, జనవరి 06(నినాదం):**
ఈనెల 28 నుండి 31 వరకు జరిగే నీరుకుల్ల, వె గురుపల్లి సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని తహసిల్దార్ బషీరుద్దీన్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం సు ల్తానాబాద్ మండల కేంద్రం లోని తాహసిల్దార్ కా ర్యాలయంలో జాతర ఏర్పాట్లపై సంబంధిత అధి కారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు.జాతరకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, పారిశు ధ్యత,రహదారి,పార్కింగ్,నిరంతర విద్యుత్ సౌ కర్యం,మెడికల్ టీమ్,పోలీస్ భద్రత ఇతర సౌక ర్యాల పై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దివ్య దర్శనరావు, ఎస్సై చంద్ర కుమార్, వివిధ శాఖల ఏఈలు అలీ, శ్రీకాంత్, గుణశేఖర్ రెడ్డి, సచిన్ మె డికల్ ఆఫీసర్ ఉదయ్, ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి, ఈవో శంకర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లా రంగా..
# దొరికితేనే దొంగ

## 'ఖని' లో సన్న బియ్యం స్మగ్లింగ్.. పెద్ద ఎత్తున మళ్లీ మొదలైన దందా



- టూ వీలర్లపై గల్లీగల్లీకి తిరుగుతూ సేకరణ
- స్టేట్ సివిల్ టాస్క్ ఫోర్స్‌కు పట్టుబడ్డ ఓ వాహనం
- స్థానిక అధికారుల తీరుపై అనుమానాలు !

**గోదావరిఖని, జనవరి 6 (నినాదం):**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో రేషన్ బియ్యం స్మగ్లింగ్ మళ్లీ మొదలైంది.వివిధ కారణాల మూలంగా రెండునెలలు కాస్త స్తబ్దుగా ఉండి రెండురోజుల క్రితం తిరిగి ఊపందుకుంది. స్థానిక ఓ ఇద్దరు బిల్లారంగాలు బరితెగించి నువ్వా నేనా అన్నట్లుగా ఈ దందా సాగిస్తున్నారు. దీనికి ఎటువంటి ఆటంకం కలగకుండా స్థానికంగా గల సంబంధిత అధికారులను ప్రసన్నం చేసుకున్నారు.మాది యూనిఫారం సర్వీసు కాదని సివిల్ సప్లై,అసలు అది మా పనేకాదని పోలీసు అధికారులు అంటీఅంటనట్లుగా వ్యవహరిస్తున్నట్లు అనేక ఆరోపణలున్నాయి.నగరం దాటి మార్గమధ్యలో పట్టుబడుతున్న పలు బియ్యం వాహనాలే ఈ ఆరోపణలకు దోహదమవుతున్నాయి.

**సీఎం ఆశయాన్ని నీరుగారుస్తున్న అధికారులు**

సిఎం రేవంత్ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం స్కీమ్ చేపట్టింది.కాగా సంబంధిత శాఖల అధికారుల తీరు మూలంగా సదరు స్కీమ్ సైతం నీరుగారుతోంది.

పేదల సన్నబియ్యం దళారుల చేతుల్లోకి వెళ్లటంతో లబ్దిదారులతో పాటు ప్రభుత్వం సైతం నష్టపోతోంది.
అధికారుల నిబద్దతాలోపమే దీనికి ప్రధాన కారణమనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. లబ్దిదారులతో పాటు నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్లనుండి బియ్యాన్ని స్మగ్గింగ్ చేస్తూ అక్రమార్కులు కోట్లుగడిస్తున్నారనే వాదనలున్నాయి.

**పట్టుబడకుండా కొత్త ఎత్తుగడ ...**

ఒకప్పుడు ఆటోలు, ట్రాలీలతో బియ్యం సేకరణ సాగేది.ప్రస్తుతం అక్రమార్కులు స్టయిల్ మార్చి టూ వీలర్లపై గల్లీ గల్లీకి తిరుగుతూ చిన్న సంచుల్లో బియ్యం సేకరిస్తున్నారు.ఇలా అయితే పట్టు పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని భావించి దళారులు ఈ కొత్త రూట్ ఫాలో అవుతున్నట్టుగా సమాచారం

**పటిష్ట పోలీసు పాలనలో పట్టింపు కరువు!**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కమిషనరేట్ ఏర్పాటుతో పోలీసు పాలన మరింత పటిష్టమవుతుందని అంతా భావించారు. కానీ రేషన్ స్మగ్గింగ్ విషయంలో పరిస్థితులు దానికి భిన్నంగా మారాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో రామగుండం పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పలుసార్లు దాడులు జరిపిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇటీవలి కాలంలో ఇలాంటివి ఎక్కడా పట్టుబడిన ఘటనలు లేకపోవటం,పరిధి దాటాక పట్టుబడటం వెరసీ స్టేట్ బృందానికే దొరకటం స్థానికుల్లో పలు సందేహాలకు ఊతమిస్తోంది.కాగా ఇలా ఈ అక్రమ రవాణా నిరంతరంగా సాగుతుండటంతో అధికారుల పాత్రపై పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తుతున్నాయి.

## 35 క్వింటాళ్ల బియ్యం పట్టివేత



**మోహన్ గుప్తా, డ్రైవర్ మారుతిపై కేసు**

రెండురోజుల క్రితం గోదావరిఖనికి చెందిన మోహన్ గుప్తా అనే వ్యక్తికి చెందిన 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం ట్రాలీని అప్పన్నపేట సమీపంలో స్టేట్ సివిల్ టాస్కుఫోర్స్ బృందం పట్టుకుంది. అనంతరం బియ్యంతో సహా సదరు వాహనాన్ని పెద్దపల్లి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించగా, బాధ్యులైన మోహన్ గుప్తా,వాహన ఓనర్ అండ్ డ్రైవర్ దురిశెట్టి మారుతిలపై పోలీసులు కేసు నమోదుచేసారు.

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులది కీలకపాత్ర

**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు అందజేత**





**ఖమ్మం ప్రతినిధి,జనవరి 06(నినాదం)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులకు కీలక పాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 పంచాయ తీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధిలో పంచాయతీ కార్య దర్శులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాలలో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించా రు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ గ్రామాల ను పరిశు భ్రంగా ఉంచడం వంటి బాధ్యతలు పంచాయతీ కార్య దర్శులకు ఉంటాయని, ప్రతి ఒక్క రు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికా రి రాంబాబు, టీఎన్జీవో జిల్లా అధ్య క్షులు జి. శ్రీనివాస రావు, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ నాగిరెడ్డిపేట్ తహసీల్దార్

## వ్యవసాయ భూమి బదిలీకి 50 వేలు లంచం డిమాండ్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 6 (నినాదం)**
కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండల తహసీల్దార్ యర్లగడ్డ శ్రీనివాస్ రావు ఏసీబీ వలలో చిక్కుకున్నారు. మండలంలోని తాండూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి బదిలీకి అనుకూల నివేదిక ఇవ్వడానికి రూ.50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఫిర్యాదుదారు తరఫున మధ్యవర్తిగా పనిచేసిన చినూరి అజయ్ అనే వ్యక్తి ద్వారా తహసీలార్ ఈ లంచాన్ని స్వీకరించినట్లు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. వారసత్వంగా వచ్చిన



భూమి లో తండ్రి పేరు నుంచి ఫిర్యాదుదారు పేరులోకి మార్చేందుకు అనుకూల నివేదిక ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ లంచం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.లంచం తీసుకోవడం ద్వారా ప్రజా సేవలో ఉన్న అధికారి తన బాధ్యతలను అనైతికంగా, అవినీతిగా నిర్వర్తించినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. తహసీల్దార్‌తో పాటు మధ్యవర్తి అజయ్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్ నాంపల్లి లోని ప్రత్యేక అదనపు న్యాయమూర్తి (ఎసిబి) కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందని లంచం డిమాండ్ చేస్తే 1064కి ఫోన్ చేయండి అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం అడిగితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.





NINADAM CINEMA

## టాక్సిస్‌లో రుక్మిణీ వసంత్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యుమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

## ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.



## చిరు సినిమా టిక్కెట్ వేలం.... రూ.1.11 లక్షలకు సొంతం



చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఆన్‌లైన్ టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేయగా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా అమలాపురంలో ఈ సినిమా టికెట్‌ను ఒక అభిమాని వేలంపాటలో రూ.1.11లక్షలకు సొంతం చేసుకున్నారు. పట్టణంలోని వెంకటరమణ థియేటర్‌లో ఈ వేలంపాట జరగ్గా.. మెగా అభిమాని వెంకట సుబ్బారావు ఈ టికెట్‌ను దక్కించుకున్నారు. చిరంజీవి సరసన నయనతార కనిపించనున్న ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో నటించారు.



## రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

**నటి దీపికా పదుకొనె**

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్ని రోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్ సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధ పడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787